# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 267, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు ( 9491020055) బుధవారం - 11 - డిసెంబర్ - 2024


## ఆర్‌బిఐ కొత్త గవర్నర్‌గా రెవెన్యూ కార్యదర్శి సంజయ్ మల్హోత్రా




న్యూఢిల్లీ, : రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్‌గా రెవెన్యూ కార్యదర్శి సంజయ్ మల్హోత్రా నియమి తులయ్యారు. బుధవారం నుంచి మూడేళ్లపాటు ఆయన బాధ్యతలు చేపట్టనున్నట్లు ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. మల్హోత్రా రాజస్థాన్ కేడర్‌కు చెందిన 1990 బ్యాచ్ ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ అధికారి.

## తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్,. : సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు, అధికారుల సమక్షంలో వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. గుండుపూసలు, హారం, ముక్కుపుడక, మిగతా..2లో

## జమిలి ఎన్నికలకు దిశగా కేంద్రం అడుగులు

న్యూఢిల్లీ, : జమిలి ఎన్నికలకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమయింది. ఆ దిశగా వేగంగా అడుగులు వేస్తుంది. 2027లో జమిలి ఎన్నికలు జరిగే అవకాశం ఉందని ఢిల్లీ వర్గాలు తెలిపాయి. ఈ పార్లమెంటు సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం బిల్లు పెట్టే అవకాశముందని బీజేపీ వర్గాలు వెల్లడించాయి.




## ఏపీ నుంచి రాజ్యసభ అభ్యర్థిగా ఆర్.కృష్ణయ్య : బీజేపీ ఖరారు



విజయవాడ, :డిసెంబర్ 3 మంగళవారం నుంచి రాజ్యసభ నామినేషన్లు ఆంధ్రప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల్లో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. మొదటి నుంచి ప్రచారంలో ఉన్న పేర్ల స్థానంలో కొత్త పేర్లు తెరపైకి వచ్చాయి. బీజేపీ రాజ్యసభ అభ్యర్థిగా బీసీ సంఘం నాయకుడు ఆర్.కృష్ణయ్య పేరును ఆ పార్టీ ఖరారు చేసింది.ఏపీలో మూడు రాజ్యసభ స్థానాలను భర్తీ చేసేందుకు గత మంగళవారం నోటిఫికేషన్ వెలువడనుంది. డిసెంబర్ 10వ తేదీ వరకు నామినేషన్లు వేసేందుకు గడువు ఉంది. రేపటితో గడువు ముగియనున్న నేపథ్యంలో బీజేపీ తరపున ఆర్.కృష్ణయ్య పేరును ఆ పార్టీ ఖరారు చేసింది.ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీకి ప్రాతినిథ్యం వహిస్తున్న రాజ్యసభ సభ్యుల్లో ముగ్గురు తమ పదవులకు రాజీనామా చేశారు.

# రేషన్ మాఫియా రూటు మార్చిన కేటుగాళ్లు

### విశాఖ పోర్టులో 483 మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యం సీజ్



కాకినాడ పోర్టులో నిఘా పెరగడంతో రెండు నెలలుగా విశాఖ పోర్ట్‌ను బియ్యం స్మగ్లర్లు కేంద్రంగా ఎంచుకున్నట్లు గుర్తించామని రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. దీనిపై మరింత లోతుగా విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఊహించని విధంగా కాకినాడ పోర్టులో కోటి 38లక్షల మెట్రిక్ టన్నులు, అదేవిధంగా విశాఖపట్నంలో దాదాపు 36వేల మెట్రిక్ టన్నులు రేషన్ బియ్యాన్ని మూడు సంవత్సరాలలో ఎగుమతి చేశారని తెలిపారు. సుమారుగా అంచనా వేసుకుంటే అక్రమంగా తరలించిన బియ్యం విలువ రూ.12వేల కోట్లు ఉంటుందని రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

విశాఖపట్నం, : ఏపీలో కాకినాడ పోర్టుపై మంత్రులు, అధికారులు, పోలీసులు ఉక్కుపాదం మోపడంతో కేటుగాళ్లు రూటు మార్చారు. కాకినాడ పోర్టు మీద ఫోకస్ చేయడంతో విశాఖ పోర్టును స్మగ్లింగ్‌కు కేం ద్రంగా చేసు కుంటు న్నారు. ఈ క్రమంలో విశాఖ పోర్టులో 483 మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యం సీజ్ చేశారు. రేషన్ బియ్యం మిగతా..2లో




## మంచు ఫ్యామిలిలో మళ్లీ మంటలు..!!

## డిసిప్లిన్.. మితిమీరిందా?

### అన్నదమ్ముల మధ్య గొడవలు?

హైదరాబాద్, :మంచు ఫ్యామిలిలో మళ్లీ మంటలు చెలరేగాయి. డిసిప్లిన్ కు బ్రాండ్ అంబాసిడర్స్ అంటూ చెప్పుకునే మంచు ఫ్యామిలీ మెంబర్స్.. ఇప్పుడు పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కారు.. అది కూడా పరస్పర దాడుల పేరుతో. దీంతో మంచు ఫ్యామిలీలో అసలేం జరుగుతుందన్న చర్చ మొదలైంది. ఇంతకీ అసలు మంచు ఫ్యామిలీని షేక్ చేస్తున్న ముసలమేంటి? తండ్రిపై కొడుకు.. కొడుకుపై తండ్రి ఫిర్యాదు చేసుకునే వరకు ఎందుకు వెళ్లారు?మంచు ఫ్యామిలీ అంటేనే కాస్త కాంట్రవర్సీకి కేరాఫ్‌గా ఉంటుందన్న ప్రచారం ఉంది. మోహన్ బాబు కావొచ్చు.. మంచు విష్ణు కావొచ్చు.. ఇలా ప్రతిసారి ఏదో ఒక వివాదంలో ఉంటుంది ఈ కుటుంబం. అయితే ఎప్పుడూ బయటి అంశాల్లో ఉండే ఈ వివాదాలు.. అంతర్గతంగా ఉన్నట్టు బయటపడింది మాత్రం మిగతా..2లో

# అగంతకుడు ఫోన్ పవన్ కళ్యాణ్ కు బెదిరింపులు..

### నేరుగా చంపేస్తామంటూ ఫోన్ కాల్స్..




విజయవాడ, : ఏకంగా పవన్ కళ్యాణ్‌ను చంపేస్తామంటూ అగంతకుడు ఫోన్ చేయగా, పోలీసుల దృష్టికి అధికారులు తీసుకెళ్లారు.ఇటీవల పవన్ కళ్యాణ్ కాకినాడ పోర్టును సందర్శించారు. ఆ పర్యటనలో అక్రమ రేషన్ దందాను వెలుగులోకి తెచ్చారు పవన్. కాకినాడ పోర్టుకు పర్యటన ఖరారు కాగానే, అడ్డుకునే ప్రయత్నం చేసినట్లు స్వయంగా పవన్ కళ్యాణ్ ప్రకటించారు. అప్పటివరకు కాకినాడ పోర్టు వ్యవహారం అంతగా వెలుగులోకి రానప్పటికీ, మిగతా..2లో

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేషీకి బెదిరింపు కాల్స్ రావడంతో, పోలీసులు అప్రమత్తమయ్యారు.ఈ విషయాన్ని ముందుగా పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లిన అధికారులు, అనంతరం పోలీసులకు సమాచారం అందించారు. ఈ బెదిరింపులకు పాల్పడింది ఎవరు? బెదిరింపుల వెనుక కాకినాడ పోర్టు వ్యవహారం ఉందా? లేక ఆకతాయి పనా? అనేది పోలీసులు దర్యాప్తులో తేలాల్సి ఉంది.

## చాకలి ఐలమ్మ, సమ్మక్క-సారక్కల పోరాట స్ఫూర్తితో తెలంగాణ తల్లి - రేవంత్



హైదరాబాద్,. : చాకలి ఐలమ్మ, సమ్మక్క-సారక్కల పోరాట స్ఫూర్తిని ప్రాతిపదికగా తీసుకుని విగ్రహాన్ని డిజైన్ చేసినట్లు ఆయన వివరించారు.

కుడి చేతిలో జాతికి అభయాన్ని చాటుతున్న సూచనగా, ఎడమ చేతిలో వరి, జొన్న, సజ్జ పంటలను పట్టుకుని రాష్ట్ర సంపదను ప్రతిబింబించేలా విగ్రహాన్ని రూపొందించామని తెలిపారు.తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. ఈ క్రమంలో అసెంబ్లీ లో సీఎం రేవంత్ మాట్లాడుతూ..తెలంగాణ చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టేలా తెలంగాణ తల్లి విగ్రహాన్ని మిగతా..2లో

## "ఇది హిందుస్తాన్.. మెజారిటీ ప్రజల ప్రకారమే దేశం నడుస్తుంది"




హైకోర్టు జడ్జి జస్టిస్ శేఖర్‌కుమార్ యాదవ్

ఉత్తరప్రదేశ్, : ఉత్తరప్రదేశ్‌లోని అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శేఖర్ కుమార్ యాదవ్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. "ఇది హిందుస్తాన్.. హిందుస్తాన్ అనేది దేశంలో నివసించే మెజారిటీ ప్రజల అభిమతానికి అనుగుణంగా నడుస్తుంది. ఈవిషయాన్ని చెప్పడంలో నాకు ఎలాంటి సంకోచం లేదు" అని జస్టిస్ శేఖర్ కుమార్ వ్యాఖ్యానించారు. "ఇదే న్యాయం.. మెజారిటీ ప్రజల అభిమతానికి అనుగుణంగానే న్యాయం అమలవుతుంది. దేశంలోని మెజారిటీ వర్గం కుటుంబాలు, సమాజం పొందే మిగతా..2లో

## దేవత కాదు ఆమె తల్లి... రేవంత్ సంచలన వ్యాఖ్యలు!

- దేవత తల్లి ఈ ఇద్దరి మధ్యన తేడాల గురించి ఎన్నో చెప్పవచ్చు
- తల్లి అయితే తానే ఆప్యాయంగా అక్కున చేర్చుకుంటుంది
- మరో వైపు చూస్తే బీఆర్ఎస్ నేతలు అయితే కాంగ్రెస్ ప్రభుత్వం తయారు చేయించిన తెలంగాణా తల్లి రూపాన్ని విమర్శిస్తున్నారు
- తెలంగాణ తల్లిని చాలా సాధారణంగా చిత్రీకరించడంపై ఓ వర్గం ఆగ్రహం వ్యక్తం



హైదరా బాద్ : దేవత గుడిలో ఉంటుంది. తల్లి గుం డెల్లో ఉ ంటుంది. ఈ రెండింటికీ తేడా చాలా ఉంది. దేవత అంటే ఆరాధనా భావం ఉం టుంది. తల్లి అంటే అభిమానం ఉంటుంది. దేవత కోసం మొక్కులు చెల్లించాలి. కానీ తల్లి అయితే తానే ఆప్యాయంగా అక్కున చేర్చుకుంటుంది. ఇలా దేవత తల్లి ఈ ఇద్దరి మధ్యన తేడాల గురించి ఎన్నో చెప్పవచ్చు. ఇదంతా ఎందుకు అంటే తెలంగాణా తల్లి విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయంలో ఆవిష్కరించారు.



## కేసీఆర్ మళ్లీ డుమ్మా.. రాష్ట్రవ్యాప్తంగా జోరుగా చర్చ

- పదేళ్ల పాలనపై అసంతృప్తితో ఉన్న ప్రజలు గత అసెంబ్లీ ఎన్నికల వేళ ఆ పార్టీకి చేదు ఫలితాలను ఇచ్చారు
- ప్రధాన ప్రతిపక్ష నేత పాత్ర పోషించాల్సిన కేసీఆర్ మరోసారి డుమ్మా కొట్టారు
- కాంగ్రెస్ ప్రభుత్వానికి సమయం ఇవ్వాలని చూస్తున్నట్లుగా బీఆర్ఎస్ వర్గాలు
- ఏడాది కాలంలో బడ్జెట్ సమావేశాల వేళ ఒక్క రోజు మాత్రమే ఆయన అసెంబ్లీకి వచ్చి వెళ్లారు
- ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలకు రాకపోవడంపై జోరుగా చర్చ

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో రాజకీయాలు రసవత్తరంగా నడు స్తున్నాయి. ముఖ్యంగా అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీల మధ్య రోజురోజుకూ భగ్గుమనేలా విమర్శలు, ప్రతివిమర్శలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కాగా.. ప్రధాన ప్రతిపక్ష నేత పాత్ర పోషించాల్సిన కేసీఆర్ మరోసారి డుమ్మా కొట్టారు. ఇప్పుడు దీనిపై రాష్ట్రవ్యాప్తంగా మరోసారి చర్చకు దారితీసింది. / రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి ఏడాది పూర్తిచేసుకుంది. పదేళ్లపాటు రాష్ట్రాన్ని బీఆర్ఎస్ నేతలు పాలించారు. రాష్ట్రం ఏర్పాటు నుంచి గులాబీ పార్టీనే అధికారంలో కొనసాగింది. దాంతో రెండు పర్యాయాలు కూడా ముఖ్యమంత్రిగా కేసీఆరే బాధ్యతలు చేపట్టారు. పదేళ్ల పాలనపై అసంతృప్తితో ఉన్న

శుభోదయం



### ఆరు నెలలు : ఇప్పటికైనా సంక్షేమ పథకాలపై

## కూటమి ప్రభుత్వం ఫోకస్ పెట్టకపోతే..?

విజయవాడ, : ఒకవైపు డబ్బులు లేవంటూనే మరొక వైపు రాజధాని అమరావతి నిర్మాణం కోసం పెద్దయెత్తున నిధులను వెచ్చించడం, మెట్రో రైలు వంటి ప్రాజెక్టులకు ఆమోదం తెలపడం వంటివి కూడా విమర్శలకు కారణమయ్యాయి.ఇది పేదల ప్రభుత్వం కాదన్న అభిప్రాయం నెలకొల్పేలా కూటమి ప్రభుత్వం అడుగులు పడుతున్నాయని చెప్పకతప్పదు. ఇప్పటికైనా సంక్షేమ పథకాలపై కూటమి ప్రభుత్వం ఫోకస్ పెట్టకపోతే ప్రజల్లో వ్యతిరేకత పెరిగే అవకాశముంటుందని విశ్లేషకులు సయితం హెచ్చరిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు కావచ్చింది. అయితే ఎన్నికల సందర్భంగా ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలులో మాత్రం ప్రభుత్వం పెద్దగా ఫోకస్ పెట్టలేదు. అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛను నాలుగువేల రూపాయలకు పెంచుతూ దానిని పంపిణీ చేస్తున్నారు. తర్వాత మహిళలకు ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేయడం ప్రారంభించారు. అదీ నవంబరు నెలలోనే. అంతే తప్ప ఆరు నెలల్లో ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం పెద్దగా దృష్టిపెట్టలేదన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఆరు నెలలు అంటే ఒక ప్రభుత్వానికి చిన్న సమయమే కావచ్చు. కానీ ప్రజలకు మాత్రం అది ఎక్కువ సమయమే అవుతుంది. ఎందుకంటే గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి బేరీజు వేసుకుంటారు. ఆ పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వానికి ఆరు నెలల్లో జనం ఇస్తున్నది అత్తెసరు మార్కులేనని చెప్పాలి. మద్యం దుకాణాలను ప్రయివేటు పరం చేయడంతో పాటు అన్ని బ్రాండ్లను అందుబాటులోకి తెచ్చి మందుబాబులకు కొంత ఊరట కలిగించారు. ఉచిత ఇసుక విధానం అమలు చేసింది. అలాగే అన్న క్యాంటీన్లను అందుబాటులోకి తెచ్చి పేదల కడుపు నింపే ప్రయత్నంలో కొంత సక్సెస్ అయ్యారు. అయితే ఆరు నెలల నుంచి గత ప్రభుత్వంపై చేస్తున్న విమర్శలు తప్పించి తాము అమలు చేయాల్సిన హామీల గురించి మాత్రం మాట్లాడటం లేదు. నెలకు ఆడబిడ్డకు పదిహేను వందల రూపాయలు, మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం, తల్లికి వందనం, రైతు కు పెట్టుబడి సాయం, విద్యార్థులకు వసతి దీవెన వంటివి మాత్రం అమలు చేయలేదు. గత వైసీపీ ప్రభుత్వంలో వైఎస్ జగన్ ఒక క్యాలెండర్ ను రూపొందించుకుని దాని ప్రకారం ఖచ్చితంగా ఆ డేట్ కు మాత్రం లబ్దిదారుల ఖాతాల్లో నగదు జమ చేసేవారు. వివిధ పథకాల కింద లక్ష నుంచి రెండు లక్షల రూపాయలు లబ్ది పొందిన ఇల్లు ఉందంటే ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు. కానీ ఇప్పుడు ఆరు నెలల నుంచి నగదును జమ చేయడం లేదు. కేవలం పింఛను మొత్తాన్ని నేరుగా లబ్దిదారులకు అందచేస్తున్నారు. అలాగే మొన్నఉచిత గ్యాస్ సిలిండర్ పథకానికి సంబంధించి సొమ్మును జమ చేశారు. అంతే తప్ప మరే పథకం గ్రౌండ్ చేయలేదు. దీనికి ప్రధాన కారణం..ఖజానా ఖాళీ అని చెబుతున్నారు. గత ప్రభుత్వం చేసినఅప్పులకు వడ్డీ చెల్లించాల్సి వస్తుందని పదే పదే చెబుతున్నారు. కానీ ప్రజలు గత ప్రభుత్వం చేసిన అప్పులను పట్టించుకోరు.ఇప్పుడు ఏం చేశారన్నదే వారికి కావాల్సింది. ఇక వాలంటీర్లకు పదివేల రూపాయల నెల వేతనం ఇస్తామని ఇచ్చిన హామీ కూడా అమలుకు నోచుకోలేదు. కనీసం సూపర్ సిక్స్ హామీలను ఎప్పుడు అమలు పరుస్తామన్న తేదీలను కూడా ప్రభుత్వం చెప్పలేనిపరిస్థితుల్లో ఉంది. ం

## జమిలి ఎన్నికలకు దిశగా కేంద్రం అడుగులు

మొదటి పేజి తరువాయి

ఇప్పటికే రామ్ నాథ్ కోవింద్ కమిటీ ఇచ్చిన నివేదికను కేంద్ర మంత్రివర్గం ఆమోదించిన నేపథ్యంలోనే ఈ సమావేశాల్లోనే ఉభయసభల్లో బిల్లును ఆమోదించుకుని జమిలి ఎన్నికలకు సిద్ధం కావాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం భావిస్తుంది.2027లో ఒకే దేశ వ్యాప్తంగా ఒకే సారి లోక్ సభ, శాసనసభ ఎన్నికలు జరగనున్నాయి. ఒకే సారి ఎన్నికలు జరగడం వల్ల ఎన్నికల కోడ్ మధ్యలో అడ్డం వచ్చి అభివృద్ధికి ఆటంకం కలగదని భావించిన మోదీ ప్రభుత్వం గత కొద్ది రోజుల నుంచి జమిలి ఎన్నికల గురించి కసరత్తులు చేస్తుంది. మిత్రపక్షాల్లోని పార్టీ అగ్రనేతలను కూడా చర్చించి జమిలి ఎన్నికలకు వెళ్లాలన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. అందులో భాగంగానే ఈ శీతాకాలం సమావేశాల్లోనే బిల్లులను ఆమోదించుకుని మరింత ముందుకు వెళ్లాలని భావిస్తుంది.

## తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి

మొదటి పేజి తరువాయి

ఆకుపచ్చ చీర, కడియాలు, మెట్టెలతో పాటు చాకలి ఐలమ్మ, సమ్మక్క-సారక్క పోరాట స్ఫూర్తితో తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించారు. వరి, జొన్న, సజ్జలు, మొక్కజొన్న కంకులు తెలంగాణ తల్లి చేతిలో పొందుపరిచారు. సచివాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 20 అడుగుల కాంస్య విగ్రహాన్ని చూడడానికి పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యారు. కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని కొత్తగా రూపొందించారు. 2024 ఆగస్టు 28న రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహానికి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి ఉద్యోగులు, ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.

## ఆర్‌బిఐ కొత్త గవర్నర్‌గా రెవెన్యూ కార్యదర్శి సంజయ్ మల్హోత్రా

మొదటి పేజి తరువాయి

ఆయన కాన్పూర్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి కంప్యూటర్ సైన్స్ గ్రాడ్యుయేట్, ప్రిన్స్‌టన్ యూనివర్శిటీ, %ఖూ% నుండి పబ్లిక్ పాలసీలో మాస్టర్స్ పట్టా పొందారు.33 ఏళ్ల కెరీర్‌లో మల్హోత్రా పవర్, ఫైనాన్స్, టాక్సేషన్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, గనులు మొదలైన అనేక రంగాలలో పనిచేశారు. రెవెన్యూ కార్యదర్శిగా నియమితులు అవ్వకముందు ఆర్థిక సేవల శాఖలో కార్యదర్శిగా పనిచేశారు. రెవెన్యూ శాఖ వెబ్‌సైట్‌లోని సమాచారం ప్రకారం ఆయనకు రాష్ట్రంతో పాటు కేంద్ర ప్రభుత్వంలో ఆర్థిక, పన్నుల విషయంలో చాలా అనుభవం ఉంది.ప్రత్యక్ష, పరోక్ష పన్నుల కోసం పన్ను విధాన రూపకల్పనలో మల్హోత్రా కీలక పాత్ర పోషించారు. మంగళవారంతో శక్తికాంత దాస్ ఆర్బీఐ గవర్నర్ పదవి ముగియనుంది. ఆయన స్థానంలో రిజర్వ్ బ్యాంక్ 26వ గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా బాధ్యతలు చేపట్టనున్నారు.

## ఏపీ నుంచి రాజ్యసభ అభ్యర్థిగా ఆర్.కృష్ణయ్య : బీజేపీ ఖరారు

మొదటి పేజి తరువాయి



వీరిలో మోపిదేవి వెంకట రమణకు 2026 జూన్ 21 వరకు పదవీ కాలం ఉండగా 2024 ఆగస్టు 29న రాజీనామా చేశారు. తనకు మరోసారి రాజ్యసభకు వెళ్లే ఆలోచన లేదని మోపిదేవి అప్పట్లో స్పష్టం చేశారు. రాష్ట్ర రాజకీయాల్లోనే కొనసాగాలని భావిస్తున్నట్టు చంద్రబాబుకు కూడా తన అభిమతం వెల్లడించినట్టు మోపిదేవి స్పష్టం చేశారు.వైసీపీ తరపున రాజ్యసభ సభ్యత్వాలకు రాజీనామా చేసిన బీద మస్తాన్ రావు, ఆర్ కృష్ణయ్యలకు 2028 జూన్ 21 వరకు పదవీ కాలం ఉంది. బీద మస్తాన్ రావు మరోసారి రాజ్యసభ అవకాశం కల్పిస్తారనే హామీతో పదవికి రాజీనామా చేసినట్టు తెలుస్తోంది. తెలంగాణకు చెందిన ఆర్ కృష్ణయ్య వ్యక్తిగత కారణాలతో పదవి నుంచి తప్పుకున్నారు. ఆర్.కృష్ణయ్యకుమరోసారి అవకాశం లభిస్తుందా లేదా అనే చర్చ సాగింది. చివరకు ఆయన పేరును బీజేపీ ఖరారు చేసింది. డిసెంబర్ 3 మంగళవారం నుంచి రాజ్యసభ నామినేషన్లు డిసెంబర్ 10తో నామినేషన్ల ప్రక్రియ ముగియనుంది. డిసెంబర్ 11న నామినేషన్ల పరిశీలన, డిసెంబర్ 13న ఉపసంహరణ జరుగుతుంది. డిసెంబర్ 20వ తేదీన ఎన్నిక నిర్వహిస్తారు. అదే రోజు సాయంత్రం ఐదు తర్వాత కౌంటింగ్ జరుగుతుంది. డిసెంబర్ 24 కల్లా ఎన్నికల ప్రక్రియ ముగియనుంది. ఏపీలో ప్రస్తుతం కూటమి పార్టీలకు 164మంది సభ్యుల బలం ఉంది. దీంతో మూడు స్థానాలు ఎన్డీఏ కూటమి దక్కనున్నాయి.ఏపీ రాజ్యసభ రేసులో జనసేన తరపున సినీనటుడు, జనసేన ప్రధాన కార్యదర్శి నాగబాబు పేరు మొదట వినిపించింది. అయితే వ్యక్తిగత కారణాలతో రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు నాగబాబు విముఖత చూపినట్టు తెలుస్తోంది. మోపిదేవి స్థానంలో నాగబాబుకు అవకాశం ఇస్తారని విస్తృత ప్రచారం జరిగింది. అయితే పదవీ కాలం చాలా తక్కువగా ఉండటంతో పాటు ఎన్నిక కాకుండా రాజ్యసభకు వెళ్లడంపై నాగబాబు ఆసక్తి చూపనట్టు తెలుస్తోంది.గత ఎన్నికల్లో అనకాపల్లి నుంచి పార్లమెంటుకు పోటీ చేయాలని నాగబాబు భావించారు. అయితే ఎన్నికల పొత్తుల్లో భాగంగా ఆ సీటును బీజేపీకి కేటాయించారు. ఆ సమయంలో నాగబాబు మనస్తాపానికి గురయ్యారని, పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనకుండా హైదరాబాద్ వెళ్లిపోవడంతో పవన్ కళ్యాణ్ బుజ్జగించినట్టు వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఏపీలో రాజ్యసభ ఎన్నికలు జరుగుతుడటంతో నాగబాబుకు అవకాశం కల్పిస్తారని ప్రచారం జరిగింది.మోపిదేవి పదవీ కాలం రెండేళ్లలోపు ఉండటంతో పాటు అనారోగ్య సమస్యలు, ఎన్నికల్లో గెలిచి చట్టసభల్లో అడుగుపెట్టాలనే ఉద్దేశంతోనే నాగబాబు రాజ్యసభకు వెళ్లడం లేదని జనసేన పార్టీ వర్గాలు చెబుతున్నాయి. రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేసే విషయాన్ని జనసేన ప్రతిపాదించలేదని టీడీపీ వర్గాలు కూడా స్పష్టం చేశాయి.బీజేపీ రాజ్యసభ అభ్యర్థిని ఖరారు చేయడంతో మిగిలిన రెండు స్థానాల్లో ఎవరికి అవకాశం దక్కుతుందనే ఉత్కంఠ నెలకొంది. మరోవైపు హర్యానా, ఒడిశాల రాజ్యసభ అభ్యర్థుల్ని కూడా బీజేపీ ప్రకటించింది.

# మంచు ఫ్యామిలిలో మళ్లీ మంటలు..!! డిసిప్లిన్.. మితిమీరిందా?



విష్ణు వర్సెస్ మనోజ్ గొడవతోనే. నిజానికి అప్పటికే ఈ ఇద్దరి అన్నదమ్ముల మధ్య వివాదం కొనసాగుతోందన్న ప్రచారం జోరుగా ఉండేది. వీటిని నిజం చేస్తూ మంచు విష్ణు.. ఏకంగా మంచు మనోజ్ మేనేజర్ సారథిపై దాడి చేయడం అప్పట్లో కలకలం రేపింది. విష్ణు దాడి చేస్తున్న ఘటనను వీడియో తీసి మనోజ్ సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం కలకలం రేపింది. విష్ణు తన మనుషులని కొట్టడానికి వచ్చాడని, తరచుగా ఇంటికి వచ్చి కొడుతూ ఉంటాడని విష్ణు దాడి చేస్తున్న వీడియోని మనోజ్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. దీంతో ఇరువురి మధ్య వివాదం నిజమే అని కన్ఫామ్ అయ్యింది.ఈ వీడియో పోస్ట్ చేసిన తర్వాత మోహన్‌బాబు రంగంలోకి దిగి మనోజ్‌తో ఆ వీడియో డిలీట్ చేయించారు. కానీ అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. వీడియో వైరల్ అయింది. అన్నదమ్ముల మధ్య గొడవకి సరైన కారణాలేంటన్న క్లారిటీ తెలియలేదు కానీ.. మంచు ఫ్యామిలీలో మంటలు కొనసాగుతున్నాయని మాత్రం అర్థమైంది. ఈ ఇష్యూపై మాట్లాడిన మంచు విష్ణు తామిద్దరి మధ్య గొడవలు కామన్ అని అది చిన్న గొడవ అన్నారు. సారథితో వాగ్వాదాన్ని మనోజ్ ఆపలేకపోయాడు. అందుకే వీడియో సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడని చెప్పాడు. మనోజ్ చిన్నవాడు, వీడియో గురించి స్పందించాల్సినంత పెద్ద విషయం కాదు అంటూ విష్ణు వివరణ ఇచ్చారు. వీరి గొడవపై మోహన్ బాబు కూడా సీరియస్ అయినట్లు తెలిసింది. అన్నదమ్ముల మధ్య గొడవలు సహజమని, ఆవేశం అన్నింటికీ అనర్థమని తాను ఎన్నోసార్లు చెప్పానని మోహన్ బాబు వివరించారు.ఇదిలా ఉంటే ఈ గొడవ జరిగిన తర్వాత మంచు మనోజ్ సోషల్ మీడియాలో మోటివేషన్ కొటేషన్స్‌ని పోస్ట్ చేస్తూనే ఉన్నాడు. ఏది కరెక్ట్ అయితే దాని కోసమే పోరాడుతున్నాను, నెగిటివిటి క్రియేటివిటీకి బిగ్గెస్ట్ ఎనిమీ అంటూ పోస్ట్ చేశాడు. అది అంతటితో ఆగలేదు. బతుకు, బతకనివ్వు మీ అందరినీ మనస్ఫూర్తిగా ప్రేమిస్తున్నా.. అంటూ మరోసారి పోస్ట్ పెట్టాడు.. ఈ ట్వీట్ తన అన్న మంచు విష్ణును ఉద్దేశించేనా? అనే చర్చ మొదలైంది. అన్ని తప్పులను చూస్తూ పట్టించుకోకుండా జీవించడం కంటే.. సరైన దాని కోసం పోరాడుతూ చనిపోతాను అని అమెరికన్ రచయిత సుజీ కాసెమ్ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించారు. అన్నదమ్ముల మధ్య గొడవ తర్వాతి రోజే మనోజ్ చేసిన పోస్ట్ వైరల్ గా మారింది.ఒకప్పుడు మంచు ఫ్యామిలీ అంతా ఒకే భవనంలో ఉండేది. కొంతకాలంగా విష్ణు, మనోజ్ వేర్వేరు ఇళ్లలో ఉంటున్నారు. వివాదానికి కారణాలేంటి..? విభేదాలు ఎందుకొచ్చాయి..? అన్న విషయంపై మాత్రం అన్నదమ్ములు నోరు మెదపలేదు. కొద్ది రోజుల క్రితం మంచు మనోజ్ భూమా మౌనికా రెడ్డిని రెండో వివాహం చేసుకున్నారు. కుటుంబ సభ్యుల సమక్షంలోనే ఈ పెళ్లి వేడుక జరిగింది. మంచు విష్ణు కూడా ఈ పెళ్లికి హాజరయ్యారు. కానీ..అంటీ ముట్టనట్టు వ్యవహరించారు. అయితే ఈ పెళ్లికి మంచు లక్ష్మీ పెళ్లి పెద్దగా వ్యవహరించారు. మంచు లక్ష్మినే తమ్ముడి పెళ్లి వేడుకను దగ్గరుండి జరిపించారు. ఈ వివాహ వేడుకకు విష్ణు తన ఫ్యామిలీతో ఇలా వచ్చి అలా వెళ్లిపోయారు. దీంతో అన్నదమ్ముల మధ్య ఏదో వివాదం నడుస్తోందన్నది తేలిపోయింది.మోహన్‌బాబు అంటే డిసిప్లిన్.. డిసిప్లిన్ అంటే మోహన్ బాబు అంటూ ఏ ప్రోగ్రామ్‌కు వెళ్లినా.. ఏ వేదికపై మాట్లాడినా చెబుతుంటారు మోహన్ బాబు. తన పిల్లలను కూడా అలాగే పెంచానని చెబుతూ ఉంటారు. అలాంటి కుటుంబంలో అన్నదమ్ముల మధ్య విభేదాలు రచ్చకెక్కాయి. ఏ కుటుంబంలోనైనా అన్నదమ్ముల మధ్య ఇలాంటివి సాధారణం అంటూ గతంలో కవర్ చేసుకున్న మోహన్‌బాబు ఇప్పుడు ఏకంగా కొడుకు తనపై దాడి చేశాడని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసే పరిస్థితికి వచ్చారు. ఇందులో మరో హైలెట్ ఏంటంటే.. మోహన్‌బాబు తనపై, తన భార్యపై దాడి చేశాడని పోలీసులకు మంచు మనోజ్ కంప్లైంట్ ఇవ్వడం. అంతే కాదు తన భార్య, అసిస్టెంట్ సాయంతో బంజారాహిల్స్ లోని ఒక ప్రైవేటు ఆస్పత్రిలో చేరాడు మంచు మనోజ్.నా తండ్రి నాపై, నా భార్యపై దాడి చేశాడు.. వెంటనే చర్యలు తీసుకోండి అంటూ డయల్ 100కు ఫోన్ చేశాడు మంచు మనోజ్. దీంతో ఈ వివాదం వెలుగులోకి వచ్చింది. అయితే ఆ తర్వాత తన కొడుకు కూడా తనపై దాడి చేశాడని పోలీసులకు ఫిర్యాదు చేశాడు మోహన్ బాబు. దీంతో ఈ వివాదం మరింత ముదిరినట్టు తేలింది. మనోజ్‌పై మోహన్‌బాబు అనుచరుడు వినయ్ దాడి చేశాడని.. దాడి చేసిన వినయ్ విద్యానికేతన్ సంస్థలో కీలక పదవిలో ఉన్నట్టు తెలుస్తోంది. మనోజ్ ఫిర్యాదుతో పోలీసులు మోహన్ బాబు ఇంటికి కూడా వెళ్లినట్టు తెలుస్తోంది.నిజానికి లోపల ఎన్ని కుమ్ములాటలు ఉన్నా.. బయటికి మాత్రం కాస్త హుందాగా ఉండేది మంచు కుటుంబం. కానీ గత కొన్నాళ్లుగా ఈ సీన్ మారిపోయినట్టు కనిపిస్తోంది. అయితే ఈ గొడవలు ఆస్తుల విషయంలోనే జరుగుతున్నట్టు తెలుస్తోంది. మంచు మనోజ్‌ను మోహన్‌బాబు చాలా కాలంగా దూరం పెడుతున్నట్టు తెలుస్తోంది. ముఖ్యంగా మనోజ్ రెండో పెళ్లి తర్వాత ఈ దూరం మరింత పెరిగినట్టు తెలుస్తోంది. అప్పటి నుంచే ఆస్తుల పంపకంపై చర్చలు నడుస్తున్నట్లు సమాచారం. అయితే, మోహన్ బాబు పెద్ద మనసుతో చిన్నోడిని అక్కున చేర్చుకుని ఉంటే ఈ సమస్యలే వచ్చి ఉండేవి కావని సన్నిహితులు అంటున్నారు. ఆయన ఎక్కువగా విష్ణు మాటలనే వింటున్నారని, మనోజ్ చెప్పేది కూడా విని ఉంటే పరిస్థితి ఇంతవరకు వచ్చేదే కాదని తెలుపుతున్నారు. మోహన్‌బాబ్‌కు చెందిన విద్యానికేతన్ విద్యాసంస్థలతో పాటు.. ఇతర ఆస్తుల పంపకాలు విషయంలో వివాదం కొనసాగుతున్నట్టు తెలుస్తోంది.ఆస్తుల విషయంలో తనకు అన్యాయం జరుగుతుందన్న ఫీల్‌లో మనోజ్ ఉన్నారని.. అందుకే తనకు సరైన న్యాయం చేయాలని పోరాడుతున్నట్టు తెలుస్తోంది. కానీ ఈ విషయాలను బయటికి రాకుండా మంచు ఫ్యామిలీ జాగ్రత్త పడుతుంది కానీ వారికి జరగాల్సిన డ్యామేజ్ జరుగుతుంది. ఇప్పుడు కూడా పోలీసు కేసుల విషయంలో మంచు కుటుంబం స్పందించింది. తండ్రి, కొడుకులు పరస్పర ఫిర్యాదులు చెసుకున్నారనే ప్రచారంలో నిజం లేదని తెలిపింది. మంచు మనోజ్ దెబ్బలతో వచ్చి మరీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు కథలు అల్లుతున్నారని.. ఇందులో ఎలాంటి వాస్తవం లేదని ప్రకటించింది.

## రేషన్ మాఫియా : రూటు మార్చిన కేటుగాళ్లు

మొదటి పేజి తరువాయి

పక్కదారి పట్టకుండా ఉక్కుపాదం మోపామని రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.మంత్రి నాదెండ్ల మనోహర్ సోమవారం నాడు ఆయన విశాఖ పోర్టును ఆకస్మిక తనిఖీ చేశారు. కాకినాడ నుంచి తమ ఆటలు సాగడం లేదని రైస్ స్మగ్లర్లు వైజాగ్ పోర్టును కేంద్రం చేసుకున్నారన్న ఆరోపణలు రావడంతో ఆకస్మిక తనిఖీల్లో అక్రమ రవాణా పెద్ద ఎత్తున బయటపడింది. కంటైనర్ ఫ్రైట్ స్టేషన్‌లో ఎగుమతికి సిద్ధంగా ఉన్న 483 మెట్రిక్ టన్నుల పీడీఎస్ బియ్యంను సీజ్ చేశారు. కాకినాడ పోర్టులో నిఘా పెరగడంతో రెండు నెలలుగా విశాఖ పోర్ట్‌ను బియ్యం స్మగ్లర్లు కేంద్రంగా ఎంచుకున్నట్లు గుర్తించామని పేర్కొన్నారు. దీనిపై మరింత లోతుగా విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.గత వైసీపీ ప్రభుత్వంలో ఊహించని విధంగా కాకినాడ పోర్టులో కోటి 38లక్షల మెట్రిక్ టన్నులు, అదేవిధంగా విశాఖపట్నంలో దాదాపు 36వేల మెట్రిక్ టన్నులు రేషన్ బియ్యాన్ని మూడు సంవత్సరాలలో ఎగుమతి చేశారని తెలిపారు. సుమారుగా అంచనా వేసుకుంటే అక్రమంగా తరలించిన బియ్యం విలువ రూ.12వేల కోట్లు ఉంటుందని పేర్కొన్నారు.

## అగంతకుడు ఫోన్ : పవన్ కళ్యాణ్ కు బెదిరింపులు..

మొదటి పేజి తరువాయి

పవన్ పర్యటనతో కేంద్రం సైతం పోర్టుపై ప్రత్యేక నిఘా ఉంచింది. కాకినాడ పోర్టు వ్యవహారం పలు మలుపులు తిరుగుతూ, నిరంతరం వార్తల్లో నిలుస్తోంది. మొత్తం మీద కాకినాడ పోర్టు కేంద్రంగా సాగుతున్న అక్రమ దందాను పవన్ కళ్యాణ్ వెలుగులోకి తీసుకురావడంతో సంచలనంగా మారింది.తాజాగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేషీకి బెదిరింపు కాల్స్ వచ్చినట్లు తెలుస్తోంది. ఏకంగా పవన్ కళ్యాణ్ ను చంపేస్తామని హెచ్చరిస్తూ అగంతకుడు ఫోన్ చేసినట్లు సమాచారం. అలాగే అసభ్య పదజాలంతో మెసేజ్ లు కూడా రావడంతో, డిప్యూటీ సీఎం పేషీ అధికారులు అప్రమత్తమయ్యారు. ఈ విషయాన్ని ముందుగా పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లిన అధికారులు, అనంతరం పోలీసులకు సమాచారం అందించారు. ఈ బెదిరింపులకు పాల్పడింది ఎవరు? బెదిరింపుల వెనుక కాకినాడ పోర్టు వ్యవహారం ఉందా? లేక ఆకతాయి పనా? అనేది పోలీసులు దర్యాప్తులో తేలాల్సి ఉంది. డిప్యూటీ సీఎం హెూదాలో ఉన్న పవన్ కళ్యాణ్ కు భద్రత మరింత పటిష్టం చేయాలని జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు కోరుతున్నారు.

## చాకలి ఐలమ్మ, సమ్మక్క-సారక్కల పోరాట స్ఫూర్తితో తెలంగాణ తల్లి - రేవంత్

మొదటి పేజి తరువాయి



రూపొందిం చినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించారు. చాకలి ఐలమ్మ, సమ్మక్క-సారక్కల పోరాట స్ఫూర్తిని ప్రాతిపదికగా తీసుకుని విగ్రహాన్ని డిజైన్ చేసినట్లు ఆయన వివరించారు. కుడి చేతిలో జాతికి అభయాన్ని చాటుతున్న సూచనగా, ఎడమ చేతిలో వరి, జొన్న, సజ్జ పంటలను పట్టుకుని రాష్ట్ర సంపదను ప్రతిబింబించేలా విగ్రహాన్ని రూపొందించామని తెలిపారు.ఈ విగ్రహం రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని సీఎం చెప్పారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను నిలబెట్టడంలో ఈ విగ్రహం ముఖ్యపాత్ర పోషిస్తుందని అభిప్రాయపడ్డారు. విగ్రహానికి అవసరమైన రూపకల్పన, ప్రతిష్టాపన కోసం ప్రఖ్యాత శిల్పులకు బాధ్యతలు అప్పగించినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవానికి ఈ విగ్రహం చిహ్నంగా నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ తల్లి విగ్రహం ప్రతిష్టాపనతోపాటు, ప్రతి ఏడాది డిసెంబర్ 9న తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవాలను అధికారికంగా నిర్వహించనున్నట్లు సీఎం వెల్లడించారు. ఈ ఉత్సవాలు రాష్ట్రంలోని ప్రజల ఐక్యత, చరిత్రపైన గర్వాన్ని కలిగించేలా ఉంటాయని చెప్పారు. ఉత్సవాల్లో భాగంగా విద్యార్థులకు, యువతకు రాష్ట్ర చరిత్ర, సంస్కృతి పట్ల అవగాహన కలిగించే కార్యక్రమాలను కూడా నిర్వహిస్తామని పేర్కొన్నారు.చాకలి ఐలమ్మ, సమ్మక్క-సారక్కల వంటి మహా వీరాంగనల చరిత్రను గుర్తుచేస్తూ, వారి త్యాగాలకు గౌరవంగా ఈ విగ్రహం రాష్ట్ర ప్రజల గుండెల్లో గుడి కట్టిస్తుందని సీఎం అభిప్రాయపడ్డారు. మహిళల సంక్షేమం, సాధికారితకు ఈ విగ్రహం స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు రాష్ట్రానికి గర్వకారణంగా నిలుస్తుందని, దీనిని ప్రతిష్టాపన చేయడం ద్వారా దేశంలోనే వినూత్నమైన కార్యక్రమంగా చరిత్రలో నిలుస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ అన్నారు.

## "ఇది హిందుస్తాన్.. మెజారిటీ ప్రజల ప్రకారమే దేశం నడుస్తుంది"

మొదటి పేజి తరువాయి

ప్రయోజనాలు, సంక్షేమం, సంతోషం ఆధారంగానే అంతా నడుస్తుంది" అని న్యాయమూర్తి పేర్కొన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో విశ్వహిందూ పరిషత్ (వీహెచ్‌పీ) నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ న్యాయమూర్తి జస్టిస్ శేఖర్ కుమార్ యాదవ్ ఈ వ్యాఖ్యలు చేశారంటూ 'లైవ్ లా' ఒక కథనాన్ని ప్రచురించింది.దేశంలో యూనిఫామ్ సివిల్ కోడ్(యూసీసీ)ను అమలు చేయాలి. ఒకరికి మించి భార్యలు, ట్రిపుల్ తలాఖ్, హలాలా వంటివి ఆమోదయోగ్యం కావు. పర్సనల్ లా పేరుతో వీటిని పాటిస్తామంటే కుదరదు. హిందూ శాస్త్రాలు, వేదాల్లో మహిళలను దేవతలుగా కీర్తించారు. అలాంటి వనితలను అగౌరవపర్చడాన్ని అనుమతించకూడదు. మహిళలకు ట్రిపుల్ తలాక్ ఇచ్చేస్తాం. కానీ వాళ్లకు భరణం ఇవ్వం అంటే కుదరదు. యూసీసీని కేవలం వీహెచ్‌పీ, ఆర్‌ఎస్ఎస్‌లే కాదు.. దేశ సుప్రీంకోర్టు కూడా సమర్థించింది" అని న్యాయమూర్తి జస్టిస్ శేఖర్ కుమార్ యాదవ్ పేర్కొన్నారు. "హిందూయిజంలో గతంలో బాల్య వివాహాలు, సతి వంటి దురాచారాలు ఉండేవి. అయితే రామ్మోహన్ రాయ్ లాంటి సంఘ సంస్కర్తలు వాటిని నిర్మూలించడానికి మహా పోరాటాలు చేశారు" అని ఆయన తెలిపారు. "దేశంలోని ఇతర మతాల వాళ్లు హిందూ కల్చర్, సంప్రదాయాలను గౌరవించకున్నా పర్వాలేదు. కానీ అగౌరవపర్చకుంటే చాలు. భారత మహోన్నత వ్యక్తులు, ఇక్కడి దేవతలను గౌరవించాలి" అని జడ్జి తెలిపారు. కాగా, ఇదే కార్యక్రమంలో అలహాబాద్ హైకోర్టుకు చెందిన మరో న్యాయమూర్తి జస్టిస్ దినేశ్ పాఠక్ కూడా పాల్గొన్నారు.

## దేవత కాదు ఆమె తల్లి... రేవంత్ సంచలన వ్యాఖ్యలు!

మొదటి పేజి తరువాయి

అయితే గత కొద్ది రోజులుగా తెలంగాణా తల్లి విగ్రహం రూపకల్పన మీద ప్రజలలో చర్చ సాగుతోంది.మరో వైపు చూస్తే బీఆర్ఎస్ నేతలు అయితే కాంగ్రెస్ ప్రభుత్వం తయారు చేయించిన తెలంగాణా తల్లి రూపాన్ని విమర్శిస్తున్నారు. వారు తాము అధికారంలోకి వస్తే కొత్త విగ్రహాన్ని తయారు చేయిస్తామని చెబుతున్నారు. ఒక విధంగా తెలంగాణా తల్లి విగ్రహం అన్న ఇపుడు వివాదాలకు కేంద్ర బిందువు అవుతోంది.అయితే దీని మీద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనదైన శైలిలో పూర్తిగా వివరించారు. తాము ఎందుకు ప్రస్తుతం రూపంలో ఉన్న తెలంగాణా తల్లి విగ్రహాన్ని ఎంచుకున్నామన్న దానికి ఆయన చాలా డీటైల్డ్ గా చెప్పాల్సింది చెప్పారు.అంతకుముందు తెలంగాణ తల్లి విగ్రహం అంటే ఆభరణాలు, కిరీటం, ఒక చేతిలో గోధుమ గింజలు మరో చేతిలో బతుకమ్మతో కూడిన గొప్పదైన చీరను ధరించింది. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం తయారు చేయించిన ఈ కొత్త డిజైన్‌లో తెలంగాణ తల్లి విగ్రహం చాలా సాధారణంగా ఆకుపచ్చ చీర ధరించి, ఒక చేతిలో గోధుమ గింజలు పట్టుకుని, కుడిచేత్తో అభయ హస్తం చూపిస్తూ ఉంటుంది.దీంతోనే వస్తోంది అసలైన వివాదం. ఎందుకు అంటే కొత్త డిజైన్‌లో ఆభరణాలు లేవు అలాగే తెలంగాణ తల్లిని చాలా సాధారణంగా చిత్రీకరించడంపై ఓ వర్గం ఆగ్రహం వ్యక్తం చేసింది. దీని మీద అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తాము ఎంచుకున్న ఈ సరికొత్త డిజైన్ లో తెలంగాణా తల్లి దేవత కాదని ఆమె అచ్చమైన అమ్మ అని అభివర్ణించారు. కన్న తల్లిని పోలి ఉండేలా విగ్రహం తయారు చేశామని ఆయన చెప్పారు. తెలంగాణా తల్లిని దేవతగా డిజైన్ చేయాలా లేదా తల్లిగా చూపించాలా అన్న రెండు రెండు కోణాలు ఉన్నాయని ఆయన చెబుతూ తాము అయితే తల్లినే ఎంచుకున్నామని అన్నారు. ప్రతీ ఒక్కరికీ ఆమె మాతృమూర్తి అన్న అనుభూతి రావాలన్న ఉద్దేశ్యంతోనే ఈ విధంగా తెలంగాణా తల్లిని డిజైన్ చేయించామని చెప్పారు. ఇక చాలా మంది మేధావులు వివిధ రంగాల నిపుణులు కూడా తెలంగాణా విగ్రహంలో మాతృమూర్తి రూపమే అవసరమని చెప్పారని ముఖ్యామంత్రి సభకు తెలియచేశారు. ఇక్కడ రేవంత్ రెడ్డి మరిన్ని విషయాలను చెప్పారు. కావాలని అనుకుంటే దేవతలను దేవాలయాలలో చూడవచ్చునని, అదే ఒక తల్లి అయితే ప్రతీ ఇంట్లోనూ ఉంటుందని ఆ తల్లి ఒడిలోనే బిడ్డలంతా పెరుగుతారని ఆయన అన్నారు. అలా తెలంగాణా తల్లి ఒడిలోంచి తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడిందని ఆయన గుర్తు చేశారు. అందుకే ప్రతి ఒక్కరూ మదర్లీ డిజైన్‌ను చూసి అమ్మ తమతో ఉందని తీయని మధురమైన అనుభూతిని పొందాలని ఈ విధంగా విగ్రహం రూపకల్పన చేశామని అన్నారు. ఇక మీదట తెలంగాణా తల్లి విగ్రహంలో ప్రతి ఒక్కరూ తమ అమ్మని చూస్తున్నట్లు భావిస్తారని రేవంత్ రెడ్డి చెప్పారు.మొత్తానికి చూస్తే రేవంత్ రెడ్డి తెలంగాణా తల్లి విగ్రహం రూపకల్పన విషయంలో ప్రభుత్వం ఆలోచనలను సమర్థించుకుంటూనే అమ్మతనంతో అందరినీ ఒప్పించేలా యతించారు. మరి సీఎం రేవంత్ వాదన కానీ ఆయన దృష్టి కోణం కానీ విపక్షాలను ఒప్పిస్తుందా లేదా విమర్శలు మరింతగా ఎక్కు పెట్టేలా చేస్తుందా అన్నది చూడాల్సి ఉంది.

## కేసీఆర్ మళ్లీ డుమ్మా.. రాష్ట్రవ్యాప్తంగా జోరుగా చర్చ

మొదటి పేజి తరువాయి

ప్రజలు గత అసెంబ్లీ ఎన్నికల వేళ ఆ పార్టీకి చేదు ఫలితాలను ఇచ్చారు. దాంతో అధికారంలో కోల్పోయి బీఆర్ఎస్ ప్రతిపక్ష పార్టీగా పాత్ర పోషించాల్సి వచ్చింది. అయితే.. ప్రజాతీర్పును గౌరవించి ప్రతిపక్ష పాత్రను పోషించాల్సిన బీఆర్ఎస్ అధినేత, మాజీముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీకి వచ్చేందుకు ముఖం చాటేస్తున్నారు. ప్రజాసమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసి.. ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాకుండా ఫాంహౌజ్‌కే పరిమితం అవుతున్నారు. ఇప్పటికే చాలా సందర్భాల్లోనూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక అప్పీల్ చేశారు. సీనియర్ నాయకుడైన మీరు అసెంబ్లీకి వచ్చి తమకు సూచనలు ఇవ్వాలని.. తమ పాలనను ముందుకు నడిపించాలని కోరారు. విలువైన సూచనలతో ప్రజల సమస్యలను మరింత దూరం చేయొచ్చని పేర్కొన్నారు. అసెంబ్లీ రండి.. వచ్చి మమ్మల్ని ఇరుకున పెట్టండి.. నిలదీయండి అని కూడా కోరారు. కానీ.. కేసీఆర్ మాత్రం ఎప్పటిలాగే.. ఈ సారి కూడా అసెంబ్లీ సమావేశాల్లో కనిపించలేదు. ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వానికి సమయం ఇవ్వాలని చూస్తున్నట్లుగా బీఆర్ఎస్ వర్గాలు చెబుతూ వచ్చాయి. అందుకే కేసీఆర్ ప్రజల్లోకి రావడం లేదని అన్నారు. మరి.. కాంగ్రెస్ కొలువుదీరి కూడా ఏడాది సమయం గడిచింది. ఇప్పటికి కూడా ఎందుకు రావడం లేదన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఏడాది కాలంలో బడ్జెట్ సమావేశాల వేళ ఒక్క రోజు మాత్రమే ఆయన అసెంబ్లీకి వచ్చి వెళ్లారు. అది కూడా చుట్టపుచూపుగా అలా వచ్చి.. ఇలా వెళ్లిపోయారు. ఇక అప్పటి నుంచి ఇటు అసెంబ్లీకి కానీ.. అటు ప్రజల్లోకి కానీ రావడం లేదు. తాజాగా.. అసెంబ్లీ సమావేశాల్లో రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుపై కీలక చర్చ పెట్టారు. ఏడాది పాలన పూర్తిచేసుకున్న సందర్భంగా అసెంబ్లీ సమావేశాలు ఏ విధంగా జరుగుతాయో అని అందరూ అనుకున్నారు. ఈ క్రమంలోనే ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలకు రాకపోవడంపై జోరుగా చర్చ మొదలైంది. మరోవైపు.. కేసీఆర్ ఎప్పుడు అసెంబ్లీకి వస్తారా..? ఎప్పుడు దుమ్మదులుపుదామా అన్నట్లుగా రేవంత్ ఎదురుచూస్తున్నట్లు అర్థమవుతోంది. కానీ రేవంత్ రెడ్డికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఈసారి కూడా ఆ చాన్స్ ఇవ్వలేదు. ముందుముందు కూడా ఆయన అసెంబ్లీ సమావేశాలకు వస్తారా లేదా అన్నది కూడా అనుమానంగానే ఉంది.

# గోదావరి మాత అవార్డు అందుకున్న డాక్టర్ చప్పిడి



స్టేట్ బ్యూరో, ఆచంట ఆనంద్ దక్షిణా మూర్తి, (శుభోదయం న్యూస్ ): చారిత్రాత్మక పద్మినిపురం పశ్చిమగోదావరి జిల్లా గణపవరంలో శ్రీ రుద్రరాజు ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ ఆర్ ఎస్ రాజు చంద్రావతి దంపతుల జయంతోత్సవ సభ ఆర్యవైశ్య వర్తక సంఘం భవనం నందు శ్రీ ఆర్ .వి ఎస్ రాజు అధ్యక్షతన జరిగింది ముఖ్యఅతిథిగా పశ్చిమగోదావరి జిల్లా సహృదయమండలి ప్రధానకార్యదర్శి శ్రీ ఇందుకూరి బాల భాస్కర వెంకట వరప్రసాద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ కళలు సాహిత్య వైద్య మొదలైన రంగాలలో విశేష ప్రతిభ కనబరిచిన వారిని ప్రేమాభిమానములతో గోదావరి మాత అవార్డు పురస్కారాన్ని అందించడం చాలా ఆనందంగా ఉందని గత 27 సంవత్సరాల నుంచి ఈ అవార్డు ప్రధాన కార్యక్రమాలు ప్రస్తుతం వారి తల్లిదండ్రుల 95వ జయంతి సందర్భంగా ఇవ్వడం గర్వకారణం అని తెలియజేశారు కానూరి బద్రీనాథ్ మాట్లాడుతూ ఆర్ వి ఎస్ రాజు గారు ఆత్మ తృప్తిగా మనస్సాక్షిగా ఏవైనా ఏ పనైనా చేస్తారని అలాగే ప్రతి ఒక్కరిని ఆదుకుంటారని తెలియజేశారు కార్యక్రమంలో రాజమండ్రి నుంచి శ్రీమతి రమాదేవి గారు లెక్చరర్ చిత్రలేఖన రంగం నుంచి తణుకు శాస్త్రి గారు సాహసరంగా నుంచి శ్రీనివాస్ వర్మ ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత కానురి బద్రీనాథ్ గణపవరం ప్రముఖులు ఆర్యవైశ్య వర్తక సంఘ సభ్యులు అలయన్స్ డిస్ట్రిక్ట్ 106 గవర్నర్ అలై వనం శ్రీనివాసరావు బీసీ ఎంప్లాయిస్ తూర్పుగోదావరి అధ్యక్షులు శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

# టంగుటూరులో జరిగిన రెవెన్యూ సదస్సు!




టంగుటూరు మండల రిపోర్టర్ :- వెంకటేశ్వర్లు టి (శుభోదయం న్యూస్ :- రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రెవెన్యూ సర్వేకి సంబంధించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా స్థానిక గ్రామ పంచాయతీ ఆవరణంలో గ్రామ రెవెన్యూ సదస్సు మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టంగుటూరు మండల తాసిల్దార్ జి ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం




ఎంతో ప్రతిష్టాత్మక తీసుకున్న ఈ కార్యక్రమం నెల రోజులు పాటు అంటే వచ్చే ఏడాది (2025) జనవరి 4వ తేదీ వరకు టంగుటూరు మండలంలోని ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిరంతరాయంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో ప్రజా సమస్యలపై అర్జీలు స్వీకరించి రసీదులు ఇవ్వనున్నట్లు తెలిపారు. సమస్య – పరిష్కారం అనేది ఆన్ లైన్లో చూప బడుతుందని ఒక ప్రశ్నకు సమాధానంగా తెలిపారు. ప్రధానంగా ఎండోమెంట్ రెవెన్యూ సర్వేలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించే దానిలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ప్రతిరోజు మండల పరిధిలోని ఒక్కొక్క గ్రామంలో ఈ సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు రెవిన్యూ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండటం జరుగుతుందన్నారు. కనుక రెవిన్యూ సమస్యలను తీర్చుకునేందుకు ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో పంచాయితీ మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు రైతు నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు మక్కెన కోటేశ్వరరావు జనసేన పార్టీ మండల అధ్యక్షులు కందుకూరి రాంబాబు పంచాయతీ కార్యదర్శి హరిబాబు మండల సర్వేయర్ నందయ్య వీఆర్వోలు విలేజ్ సర్వేయర్లు ఎండోమెంట్ సిబ్బంది గ్రామ రైతులు పట్టణ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# పశువులు అక్రమ రవాణా పై చర్యలు చేపట్టాలి.



విజయనగరం, జిల్లా ప్రతినిధి, బొద్దాన శ్రీనివాస్ ( శుభోదయం న్యూస్):దత్తిరాజేరు మండలం పెదమానాపురం పశువులు సంతలో జరుగుతున్న అక్రమ రవాణా పై చర్యలు చేపట్టాలని,కేసులు నమోదు చేయాలని బొబ్బిలి రెవిన్యూ డివిజన్ అధికారి జె.వి.వి.యస్ రామ్మోహనరావు అన్నారు.తేదీ 10-12-24 మంగళవారం మధ్యాహ్నం 12గంటలకు బొబ్బిలి రెవిన్యూ డివిజనల్ కార్యాలయంలో జరిగిన డివిజనల్ జంతు సంక్షేమ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జంతు సంక్షేమ0 కోసం ప్రభుత్వ0 అనేక చట్టాలు చేసిందని వాటి అమలుకు అధికారులు కృషి చేయాలన్నారు. గ్రామాల్లో కోడి,పొట్టేలు పందాలు జరగకుండా చూడాలని దేవాలయాలకు 300మీటర్లు వరకు ఎటువంటి జంతు బలులు జరగకుండా బోర్డులు ఏర్పాటు చేయాలని,కుక్కలను చంపకుండా వాటికి సంతాన నిరోధక చికిత్సలు చేయాలని మండలస్థాయిలో తహసీల్దార్ అధ్యక్షతన జంతు సంక్షేమ కమిటీ సమావేశాలు ఏర్పాటుకు చేపట్టాలన్నారు చిన్నతనం నుండి విద్యార్థుల్లో జంతువులు పట్ల జాలి, దయ కలిగించేందుకు పాఠశాలల్లో కైండ్నెస్ క్లబ్స్ ఏర్పాటు చేయాలన్నారు.ఆంధ్రప్రదేశ్ గో సంరక్షణ సమైఖ్య రాష్ట్ర అధ్యక్షులు "జీవబందు"లోగిశ రామకృష్ణ మాట్లాడుతూ బొబ్బిలి నుండి బొండపల్లి వరకు హైవే మీదుగా ప్రతిరోజూ పశువులు అక్రమ రవాణా రాత్రి పగలు తేడా లేకుండా హింసాత్మకంగా పశువులను రవాణా చేస్తున్నారన్నారు.దీనిపై అధికారులు ఎటువంటి కేసులు నమోదు చేయడ0లేదని అన్నారు.ప్రతి మండలంలో జంతు సంక్షేమ కమిటీలు ఏర్పాటు చేసి ఎక్కడికక్కడ పశు రవాణా ఆరికట్టలన్నారు.ఈ కార్యక్రమంలో బొబ్బిలి పశు సంవర్దక శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాజగోపాల్, అసిస్టెంట్ డైరెక్టర్ ఎల్.విష్ణు, డివిజనల్ పంచాయతీ అధికారి ఆరికతోట మోహనరావు, దత్తిరాజేరు డిప్యూటీ తహసీల్దార్ టి.రత్నకుమారి,బొబ్బిలి డ్రగ్ ఇన్స్పెక్టర్ కార్యాలయం నుండి పి. మణికంఠ,బొబ్బిలి మండల కార్యాలయం నుండి యన్.యస్.పి రాజు,బొబ్బిలి ఉప విద్యాశాఖ కార్యాలయం నుండి టి.సత్యనారాయణ, ఆంధ్రప్రదేశ్ గోసంరక్షణ సమైఖ్య రాష్ట్ర కార్యదర్శి కెవియర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మోకాలు నొప్పులను మొదటి దశలో గుర్తించి, సరైన చికిత్స తీసుకుంటే ఆపరేషన్ అవసరం లేదు ఎముకల స్పెషలిస్ట్ డాక్టర్ దివ్య



చీరాల, (శుభోదయం న్యూస్):మోకాలు నొప్పులను మొదటి దశలో గుర్తించి, సరైన చికిత్స తీసుకుంటే ఆపరేషన్ అవసరం లేదని ఇప్పుడు మోకాలు నొప్పులకు మరియు కీళ్ల నొప్పులకు అత్యాధునికమైనటువంటి




పీఆర్పీ వైద్య సదుపాయం చీరాలలో అందుబాటులో ఉందని తెలిపిన ఎముకల స్పెషలిస్ట్ డాక్టర్ దివ్య తెలిపారు. షుగర్ ఉన్నవారు తప్పనిసరిగా ఆహార నియమాలు పాటిస్తూ, వ్యాయామం చేస్తూ ఉండాలని,సంవత్సరానికి ఒకసారి గుండె, కళ్ళు, కిడ్నీ పరీక్షలు చేయించుకుంటూ క్రమం తప్పకుండా





మందులు వాడాలని తెలిపిన షుగర్ స్పెషలిస్ట్ డాక్టర్ జి. నవీన్ కుమార్. శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ నందు షుగర్, ఎముకులు మరియు కంటి సమస్యలపై ఉచిత వైద్య శిబిరం నిర్వహించరు, షుగర్ మరియు జనరల్ ఫిజీషియన్ డాక్టర్ నవీన్ కుమార్ మరియు ఎముకల స్పెషలిస్ట్ డాక్టర్ పి దివ్య, లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ గవిని లక్ష్మీనారాయణ, సీనియర్ ఆత్మలిక్ ఆఫీసర్ డాక్టర్ తాడివలస కుమార్ పాల్గొని వైద్య సేవలు అందించారు, ఈ వైద్య శిబిరంలో 106 మంది వినియోగించుకొనరు,వీరికి ఉచితంగా రక్త పరీక్షలు, ఈసీజీ ,గుండె పరీక్షలు మరియు అవసరమైన వారికి మందులు అందజేశారు, డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా అవసరం అయిన వారికి ఆపరేషన్లు ఉచితంగా చేస్తారని తెలిపిన మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తాడివలస దేవరాజు,ఈ వైద్య శిబిరంలో హాస్పిటల్ జనరల్ మేనేజర్ తాడివలస సురేష్, హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# భగవద్గీత చిత్రాన్ని చిత్రించిన రామకోటి రామరాజు

## నేటి తరానికే కాదు రాబోయే తరానికి గొప్ప కరదీపిక భగవద్గీత

## భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు



హైద్రాబాద్, (శుభోదయం న్యూస్): గీత జయంతిని పురస్కరించుకుని కృష్ణ, అర్జునుడు, భగవద్గీత పుస్తకం చిత్రాలను అవాలను ఉపయోగించి అత్య అద్భుతంగా చిత్రించి మంగళవారం నాడు రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి భక్తిని చాటుకున్నాడు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ గీత మనిషిలోని నిరాశను పోగొట్టి ఆషాజీవిగా మారుస్తుందన్నారు. భగంతుడు స్వయంగా గానం చేయబట్టి అది భగవద్గీత అయిందన్నారు. నేటి తరానికే కాదు రాబోయే ఎన్నో తరాలకు భగవద్గీత ఓ గొప్ప కరదీపిక అన్నారు. తన కర్తవ్యాన్ని తానే నిర్వహించాలని అందులోనే ఆనందనం ఉందన్నారు.

# కాకినాడలో గాలిపెల్లి కుమార్ సేవ భూషణ్ అవార్డు అందుకున్నారు..




హైదరాబాద్, (శుభోదయం న్యూస్): హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ కాకినాడ వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా కాకినాడలో డీ కన్వేషన్ హాల్లో జరిగిన సేవ భూషణ్ అవార్డులలో భాగంగా గాలిపెల్లి కుమార్,సేవ భూషణ్ అవార్డు నుకాకినాడ జిల్లా జడ్జి భూపతి వసంత్ కుమార్, కాకినాడ టౌన్ డి.ఎస్.పి విష్ణు, హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బోడ్డుపాటి దాస్ ఇతర ప్రముఖులు చేతులు మీదగా సేవ భూషణ్ అవార్డును గాలిపెల్లి కుమార్ అందుకోవడం జరిగింది..గాలిపెల్లి కుమార్ చేస్తున రక్తదాన సేవా కార్యక్రమాలు,నిరుపేదలకు నిత్యావసర వస్తువుల పంపిణీ, వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులుకు దుప్పట్లు చీరలు పంపిణీ, అనాధ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమలు నిర్వహించుట, పిల్లలకు నోట్ బుక్స్ పెన్నులు, స్కూల్ కిట్స్ పంపిణీ, భారతీయ చట్టాలు పై అవగాహన కార్యక్రలః మాలు నిర్వహించుట, నిరుపేద కుటుంబాలకు హాస్పిటల్ చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం చేయుట, నిత్యం ప్రజా సమస్యలపై పోరాటలు చేయుట పలు ప్రజా సమస్యలు పరిష్కరించుట,కోవిడ్ టైంలో మాస్క్ లు ,సానిటిజర్లు ,వలస కూలిలకు భోజనాలు,అనేక రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయట, రక్తదానలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించుట వంటి అనేక సేవా కార్యక్రమాలు గాను కుమార్ కు పలువురు స్వఛంధ సేవ సంస్థ ప్రతినిధులు, అధికారులు, వివిధ పార్టీల నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ కాకినాడ జిల్లా కమిటీ నాయకులు, మనం ఫౌండేషన్ డా. చక్రవర్తి, గుంతకల్లు బ్లడ్ సర్వీస్ హనుమంతురావు , ఎమర్జెన్సీ బ్లడ్ సర్వీస్ ఫౌండేషన్ అధ్యక్షుడు పెంకె దుర్గా ప్రసాద్ , తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వివిధ స్వచ్ఛంద సేవా సంస్థలు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి అంటే బిసిల పార్టీ అని మరోసారి రుజువు చేసిన ముఖ్య మంత్రికి ధన్యవాదములు

## అరవ రవీంద్ర, నెల్లూరు పార్లమెంట్ బీసీ సెల్ సెక్రెటరీ



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్): దివంగత టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు పార్టీ స్థాపించిన నాటి నుంచి నేటి వరకు తెలుగుదేశం పార్టీలో బీసీలకు పెద్దపీట వేశారని, ఆయన తరువాత ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు నాయుడు కూడా బీసీలకు సముచిత స్థానం కల్పిస్తూ బీసీల అభివృద్ధికి సహకరించాడని నెల్లూరు పార్లమెంట్ బీసీ సెల్ సెక్రెటరీ అరవ రవీంద్ర యాదవ్ తెలిపారు. నేడు బీద మస్తాన్ రావు ని రాజ్యసభ సభ్యులు గా ఖరారు చేసిన టీడీపి జాతీయ అధ్యక్షులు మరియు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అన్నారు. ముఖ్యంగా యాదవ సామాజిక వర్గానికి చెందిన వారిని రాజ్యసభ కు పంపడం ఎంతో అభినందనీయంఅని ముఖ్యంగా రాష్ట్ర మంత్రివర్గంలో యాదవ సామాజిక వర్గానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సముచిత స్థానం కల్పించాడని అన్నారు .రాజ్యసభ సభ్యులు గా ఎన్నిక అయినా బీద మస్తాన్ రావుకీ హృదయపూర్వక శుభాకాంక్షలు తమ ప్రాంత బిసి సామాజిక వర్గం తరఫున తెలుపుతున్నట్లు అన్నారు.

# రాజ్యసభ నామినేషన్ దాఖలు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్): తెలుగుదేశం పార్టీ రాజ్యసభ సభ్యునిగా బీద మస్తాన్ రావు ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిర్ణయించగా, మంగళవారం బీద మస్తాన్ రావు నామినేషన్ దాఖలు కార్యక్రమంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొన్నారు. మన జిల్లా వాసి సేవా తత్పరుడు, అనుభవం ఉన్న నేత రాజ్యసభ సభ్యునిగా ఎన్నిక కావడం శుభపరిణామం అని కాకర్ల అన్నారు. ఈ సందర్భంగా బీద మస్తాన్ రావుకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎమ్మెల్యేలు దగుమాటి కృష్ణారెడ్డి, కురుగొండ్ల రామకృష్ణ, ఇంటూరి నాగేశ్వరరావు, యార్లగడ్డ వెంకట్రావు తదితరులు ఉన్నారు.

# ఇతర దేశాలలో పొగాకు ఉత్పత్తి అధికం కావడం కారణంగా ఆశించిన మేరకు ధరలు రావడం కష్టం

## వేలం నిర్వహణ అధికారి ఏ శ్రీనివాసరావు వెల్లడి



టంగుటూరు మండల రిపోర్టర్ – వెంకటేశ్వర్లు టి (శుభోదయం న్యూస్) : ప్రపంచ దేశాల్లో పొగాకు అధిక ఉత్పత్తి అవ్వడం కారణంగా గత సంవత్సరం లాగా అధిక ధరలు ఉండవని ఇండియన్ టుబాకో అసోసియేషన్ ఇచ్చిన హెచ్చరికలు నేపథ్యంలో తెలియజేస్తున్నామని స్థానిక పొగాకు బోర్డు వేలం నిర్వహణ




అధికారి ఏ శ్రీనివాసరావు తెలిపారు. దానికి సోదాహరణగా ప్రస్తుతం సమీప కర్ణాటక రాష్ట్ర కొనుగోలు కేంద్రాల్లో ఆ పరిస్థితి నెలకొని ఉందన్నారు. సరైన ధరల్లో కొనుగోలుదారులు లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కనుక ఆంధ్ర రైతులు తస్మాత్ జాగ్రత్త అని సూచిస్తున్నామన్నారు. పరిమితితో కూడిన నాణ్యమైన పొగాకు సాగును చేపట్టాలని రైతులకు సూచించారు. మండల పరిధిలోని ఎం నిడుమనూరులో మంగళవారం జరిగిన రైతు సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రీనివాసరావు మాట్లాడుతూ అధిక ధరలకు కౌలుకు తీసుకుని వ్యవసాయం చేయరాదని బోర్డు సూచన



మేరకే పొగాకు పండించాలని పొగాకు పంటలో పురుగుమందుల అవశేషాలు లేకుండా చూసుకోవాలన్నారు. అనధికార పొగాకు సాగు బ్యారన్ల నిర్మాణం చేపట్టరాదన్నారు. ఇదిలా ఉండగా పొగాకు రైతులు ఆహార పంటల వైపు మొగ్గు చూపాలన్నారు. అందులో భాగంగా కంది మినుము సెనగ ధనియాలు పెసర మినప వంటి ఆహార పంటలను పండించాలన్నారు. ఈ కార్యక్రమంలో క్షేత్రస్థాయి అధికారి జీ ఉపేంద్ర ప్రముఖ పొగాకు వ్యాపార దిగ్గజ కంపెనీలైన ఐ టి సి /జి పి ఏ ప్రతినిధులు జి వెంకట్రావు యు శ్రీనివాసరావు తదితరులు బోర్డు సిబ్బంది గ్రామ రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## పంట నష్ట వివరాల నమోదుకు 12 తేదీ వరకు గడువు

వనమా రవికుమార్, మండల వ్యవసాయ అధికారి, వరికుంటపాడు



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): వరికుంటపాడు మండలంలోని తోటల చెరువుపల్లి మరియు జి కొండారెడ్డిపల్లి గ్రామాలలో మంగళవారం నాడు నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మరియు ఉద్యాన అధికారి పలు పంటలను సందర్శించి రైతులకు యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. ఫెంగల్ తుఫాను వలన కోత దశలోని పంటలు 33% కన్నా ఎక్కువ దెబ్బతిన్నట్లయితే, ఆ పంటల వివరాలను సంబంధిత గ్రామ వ్యవసాయ సహాయకులకు ఈనెల 12వ తేదీలోపు సమర్పించవలసినదిగా రైతులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఉద్యాన అధికారి జయశ్రీ మాట్లాడుతూ వాతావరణ




ఆధారిత పంటల బీమా పథకం క్రింద మామిడి పంటకు ఎకరానికి 2250 రూపాయలు ప్రీమియం చెల్లించి నమోదు చేసుకున్నట్లయితే 45000 రూపాయలు భీమా వర్తిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

## సెలూన్ షాపులను కార్పొరెట్ స్థాయిలో కార్పొరేషన్ ద్వారా ఆధునికరించే విధంగా చర్యలు తీసుకోవాలి

ప్రకాశం జిల్లా నాయి బ్రాహ్మణ

ఆత్మీయ సమావేశంలో డాక్టర్ తాడివలస దేవరాజు




చీరాల, (శుభోదయం న్యూస్): ఏపీ నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా ప్రతి సంవత్సరం ప్రతి నియోజకవర్గంలో నాయి బ్రాహ్మణులు ఇప్పుడు నడుపుతున్న 5 సెలూన్ షాపులను కార్పొరెట్ స్థాయిలో కార్పొరేషన్ ద్వారా ఆధునికరించే విధంగా చైర్మన్ మరియు డైరెక్టర్లు, టీటీడీ బోర్డు నెంబర్లు కృషి చేయాలని,



అందుకు కావాల్సిన నిధులను టిటిడిలో తలనీలాల ద్వారా వచ్చు ఆదాయాన్ని వినియోగించుకోవాలని తెలిపారు డాక్టర్ తాడివలస దేవరాజు.ప్రకాశం జిల్లా నాయి బ్రాహ్మణ ఆత్మీయ సమావేశం ఒంగోలులో పిల్లుట్ల సుధాకర్ రావు అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం ఒంగోలు నియోజకవర్గ పరిశీలకులు ఇనుకొండ సుబ్రహ్మణ్యం, తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు నెంబర్లు వైద్యం



శాంతారావు మరియు యస్.నరేష్, ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం మరియు కార్పొరేషన్ డైరెక్టర్లు పాల్గొన్నారు. అతిథులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు, చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ డైరెక్టర్లు నిడమానూరు రమేష్, మద్దిరాల గంగాధర్, మున్నంగి శివ శేషగిరిరావు, అప్పల రమేష్ ,సత్యనారాయణ, కొండన్న, రఘురామయ్య ,ఎస్ నరేష్ ,ఆదినారాయణ ,నాగరాజు ,వేణుగోపాల్ ,విజయ కుమార్ ,నూకరాజు ,లంక రత్నారావు, యనప ఏసు, నాదెండ్ల రాఘవ, రామాంజనేయులు , రాంబాబు, మదు ఉమ్మడి ప్రకాశం జిల్లా నుండి మరియు ఒంగోలు పట్టణ నాయి బ్రాహ్మణ సంఘీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కౌశల్ -2024 కు రాష్ట్రస్థాయికు ఎన్నిక పెదపవని గురుకుల పాఠశాల విద్యార్థిని




లింగసముద్రం, మండలం రిపోర్టర్ - కె సురేష్ (శుభోదయం న్యూస్ ): లింగసముద్రం మండలం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల పెదపవని స్కూల్లో 8వ తరగతి చదువుతున్న ఒంగోలు ఉమామహేశ్వరి అనే విద్యార్థిని కౌశల్-2024 పోస్టల్ ప్రజెంటేషన్ చెయ్యడానికి జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయికి ఎన్నికైనది. ప్రిన్సిపాల్ స్నేహలత మాట్లాడుతూ భవిష్యత్తులో మంచి స్థాయికి చేరాలని కొనియాడారు మరియు ఉపాధ్యాయులు అభినందించార. అలాగే ఆ విద్యార్థిని ఎన్నికవడానికి గైడ్ చేసిన జె ప్రవీణ, ఎల్ శ్రీవిద్యను ప్రిన్సిపాల్ అభినందించారు.

## తెలంగాణ తల్లిని కాదని సవితి తల్లి విగ్రహం ని ప్రతిష్టించిన కాంగ్రెస్ ప్రభుత్వం

పటాన్చెరు నియోజకవర్గం బి ఆర్ స్ పార్టీ నాయకుల విమర్శలు



జిన్నారం, (శుభోదయం న్యూస్): జిన్నారం మండలం వావిలాల గ్రామంలో బి ఆర్ స్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కె టీ ఆర్ మరియు మాజీ మంత్రి హరీష్ రావు గారి పిలుపు మేరకు జిన్నారం మండల పార్టీ అధ్యక్షులు నాయికోటి రాజేష్ గారి ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహనికి పాలభిషేకం చేసి పూల




మాలవేయడం జరిగింది. ఈ సందర్భంగా బి ఆర్ స్ పార్టీ నాయకులు మాట్లాడుతూ నిన్న సచివాలయం లో ప్రతిష్టించిన విగ్రహం తెలంగాణ తల్లీ కాదు సవతి తల్లి అని తెలిపారు కెసిఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలి అనుకున్నవారు లేకుండా పోయినారు అని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు వెంకటేష్ గౌడ్ గారు,మాజీ జడ్పీటీసీ కోలన్ బాల్ రెడ్డి, రాష్ట్ర నాయకులు గోవర్ధన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రాజేష్,మాణిక్ యాదవ్,రవీందర్ సార్, శివ రాజ్, జనార్దన్, నరేందర్, సురేందర్ రెడ్డి, సతీష్, సింహ రెడ్డి, ఆంజనేయులు,గణేష్, భీమ్ రావు, కదిర్, కుమారి కృష్ణ, భవాని రమేష్,మంద రమేష్, శ్రీకాంత్ గౌడ్ నారాయణ, మహేందర్, నరేష్, నర్సింగ్ రావు, దేవా, పరమేష్ రెడ్డి, రాము, శ్రీనివాస్, బిక్షపతి, ప్రభాకర్, మహేష్, శ్రీకాంత్,మహేష్ యాదవ్, అశోక్, కృష్ణ, కుమార్, శ్రీనివాస్, వెంకటేష్, నిఖిల్ గౌడ్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## చిట్కుల్లో ఘనంగా పండుగ సాయన్న వర్ధంతి

ఆయన స్ఫూర్తి భావితరాలకు ఆదర్శం : నీలం మధు ముదిరాజ్




పటాన్చెరు, (శుభోదయం న్యూస్): నిజాం రజాకర్లకు భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి పేద ప్రజల కడుపు నింపిన పోరాటయోధుడు పండగ సాయన్న అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.పండగ సాయన్న వర్ధంతిని పురస్కరించుకొని చిట్కుల్లోని



మత్స్యభవనంలో ఆ మహనీయుడు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూఈ పేద ప్రజలు ఆకలితో అలమటించకూడదని భూస్వాముల నుంచి ఆహార ధాన్యాలు దోచి పేద ప్రజల కడుపు నింపిన మహనీయుడని కొనియాడారు. ఆకలితో అల్లాడుతున్న గ్రామాలలో పండగ సాయన్న అడుగు పెడితే వారి కడుపు నింపి పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చిన ఘనత వల్లే సాయన్న కు పండగ సాయన్న అని పేరు వచ్చిందన్నారు.ముదిరాజ్ కులంలో పుట్టిన ఈ మహానీయుడు బంధుక్ ఎత్తి రజాకర్ల అన్యాయాలను ఎదిరించి ఎదురొడ్డి బహుజనులకు అండగా నిలిచాడని గుర్తు చేశారు.అలాంటి మహావీరుడు స్ఫూర్తితో భవిష్యత్తు తరాలు పోరాటాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.

## ప్రజల ప్రయోజనాలు, న్యాయమైన హక్కుల సాధనకు కేంద్ర ప్రభుత్వంతో తమ పార్టీ నిరంతరం పోరాడుతూనే ఉంటుంది

భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర




హైదరాబాద్, (శుభోదయం న్యూస్): తెలంగాణ రాష్ట్రం, ప్రజల ప్రయోజనాలు, న్యాయమైన హక్కుల సాధనకు కేంద్ర ప్రభుత్వంతో తమ పార్టీ నిరంతరం పోరాడుతూనే ఉంటుందని భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర స్పష్టం చేశారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్ లో మంగళవారం ఆయన ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ తదితరులతో కలిసి విలేకరులతో మాట్లాడారు.ఖాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటునకు తమ పార్టీ మొదటి నుంచి కొట్లాడుతూనే ఉందని, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రధాని నరేంద్ర మోడీని గతంలో పలుమార్లు కలిసి కోరడం, లేఖలు రాయడం జరిగిందన్నారు.అదేవిధంగా వినోద్ కుమార్, కల్వకుంట్ల కవిత లోకసభ సభ్యులుగా ఉన్నప్పుడు సంబంధిత మంత్రులు,అధికారులను కలిసి డిమాండ్ చేయడం,వినతిపత్రాలు అందజేశారని ఆయన వివరించారు.కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం కేసీఆర్ 160ఎకరాల భూమిని కూడా కేటాయించిన విషయాన్ని ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు.ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో పేర్కొన్నట్లు,గతంలో హామీనిచ్చిన మేరకు కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటునకు వెంటనే తగు చర్యలు తీసుకోవలసిందిగా సోమవారం రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను కోరామని చెప్పారు.కోచ్ ఫ్యాక్టరీని నెలకొల్పే వరకు బీఆర్ఎస్ విశ్రమించదని,పార్లమెంట్ లోపల,బయట పోరాడుతుందని ఎంపీ వద్దిరాజు స్పష్టం చేశారు.వ్యాగన్ రిపేర్ సెంటర్,వచ్చే కోచ్ ఫ్యాక్టరీ ఉద్యోగాలలో 60శాతం స్థానికులకే ఇవ్వాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తుందన్నారు.తెలంగాణలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సభలో అడుగుపెట్టకుండా అరెస్టులు చేయడాన్ని ఎంపీ రవిచంద్ర తీవ్రంగా ఖండించారు.మోడీ-అదానీ ఫోటోలతో ఉన్న టీ షర్ట్ ధరించి రాహుల్ గాంధీ పార్లమెంట్ లో అడుగుపెట్టడాన్ని ఆయన ప్రస్తావిస్తూ,అదే తమ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అదానీ-రేవంత్ రెడ్డి ఫోటోలున్న టీ షర్ట్స్ వేసుకుని వస్తే గేట్ వద్దనే అడ్డుకుని అరెస్టులు చేయడంలో అర్థమేమిటో ప్రజలు గ్రహించారని ఎంపీ వద్దిరాజు వ్యాఖ్యానించారు.

## బీరంగూడ వాటర్ బోర్డ్ ఎఈ ప్రవీణ్ ని కలిసిన ఈర్ల రాజు ముదిరాజ్



అమీన్పూర్, (శుభోదయం న్యూస్): అమీన్పూర్ మండలం కిష్టారెడ్డిపేట్ మరియు పటేల్ గూడా గ్రామాల పరిధిలోగల కాలనీలకు మిషన్ భగీరథ డ్రింకింగ్ వాటర్ కలెక్షన్ కొరకై అమీన్పూర్ బిజెపి మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో బీరంగూడ వాటర్ బోర్డ్ ఏఈ ప్రవీణ్ కుమార్ ని కలిసి మా యొక్క కాలనీలో జియో ట్యాగ్ చేసిన ఇండ్లకు కలెక్షన్లు అతి తొందరలో ఇయ్యాలని కోరడం జరిగింది. అదేవిధంగా జియో ట్యాగ్




చేయని ఇండ్లకు మరియు అపార్ట్మెంట్స్ కు జియో ట్యాగ్ చేయాలని ఏఈ ని కోరడం జరిగింది.ఈ విషయంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు వాటర్ బోర్డు ఏఈ ప్రవీణ్ కుమార్ తో వారి ఉన్నత అధికారులతో మాట్లాడి అమీన్పూర్ మండలంలోని కాలనీ ప్రజలకు అతి తొందరలో డ్రింకింగ్ వాటర్ ఇవ్వాలని వాటర్ బోర్డు అధికారులను కోరడం జరిగింది.ఎంపీ రఘునందన్ రావు అధికారులకు చెప్పడంతో వాటర్ బోర్డు ఏఈ ప్రవీణ్ కుమార్ సానుకూలంగా స్పందిస్తూ ఒకటి రెండు రోజుల్లో కిష్టారెడ్డిపేట్ ద్వారకా నగర్. బృందావనం కాలనీ. మేయర్ వల్లి కాలనీ లకు వాటర్ సప్లై ఇవ్వడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా మిగతా కాలనీలకు దశలవారీగా జియో ట్యాగ్ చేసి అతి తొందరలో వాటర్ సప్లై చేస్తామని ఏఈ హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ బిజెపి మండల ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీకాంత్, మండల బిజెపి సెక్రటరీలు నల్లగోని రాజ్ కుమార్ గౌడ్, శ్రీధర్ రెడ్డి,మండల కిసాన్ మోర్చ అధ్యక్షులు వీరాంజనేయులు, మెహర్ వలి కాలనీ సొసైటీ అధ్యక్షులు రాజేందర్ గౌడ్, బృందావనం కాలనీ నాయకులు జనార్ధన్, కార్తీక్, యశ్వంత్, బిజెపి బూత్ అధ్యక్షులు కుమార్ గౌడ్, రామ్ కిషన్, నాగేంద్రబాబు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా....

నేషనల్ హ్యూమన్ రైట్స్ జస్టిస్ మూమెంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు శుభాకాంక్షలు తెలిపిన వడ్లకొండ మహేందర్ గౌడ్



రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి,(శుభోదయం న్యూస్): అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూమెంట్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మరియు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ మహేందర్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు...ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ ప్రతి పౌరుడికి మాట్లాడే హక్కు స్వేచ్ఛ స్వతంత్రం ఉంటుంది అని అన్నారు ప్రజాస్వామ్యంతో ఎన్నుకోబడిన ప్రభుత్వాలు ప్రజలకు కాకుండా వారి ప్రభుత్వ స్వార్ధాల కోసం ప్రజలను బలి చేస్తున్నారు దీనిపై ఈ సందర్భంగా ఆయన ఖండిస్తూ తెలంగాణ రాష్ట్రంలో గురుకుల పాఠశాలలలో హాస్టల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు ఎన్నో ఉన్నాయన్నారు ఈ మధ్య కాలంలో ఫుడ్ పాయిజన్ వల్ల చనిపోయి ఫుడ్ పాయిజన్ వల్ల హాస్పిటల్ ,పాలవుతున్నారన్నారు ప్రభుత్వాలు వాటిపై దృష్టి పెట్టి విద్యార్థిని విద్యార్థులకు సరైన ఆహారం అందేలా వారికి సరైన వసతులు కల్పించేలా చేయాలన్నారు అలా చేయని యెడల ప్రభుత్వాలనైనా ప్రశ్నించే హక్కు ప్రతి పౌరుని పై ఉంటుందన్నారు ప్రభుత్వాల కోసం పనిచేసే అధికారులనైనా తప్పు జరిగిందంటే ప్రతి పౌరునికి ప్రశ్నించే అధికారం ఉందని తెలియజేశారు ఎక్కడ అన్యాయం జరిగిన మానవ హక్కులకు భంగం కలిగిన అక్కడ వెంటనే మేము ఉంటామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగుల కనకయ్య,జిల్లా లీగల్ అధ్యక్షులు నామతాబాద్ కిరణ్ జీ, జిల్లా కన్వీనర్ కడమండ శ్రీహరి, ఉపాధ్యక్షులు కర్రావుల రామరాజు,బురుగు వంశీ క్రిష్ణ,పాల్గొన్నట్టు తెలిపారు.

## జనవాడ గ్రామంలో విద్యార్థుల క్షేత్ర సందర్శన



హైదరాబాద్, (శుభోదయం న్యూస్): చైతన్య భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఇఇఇ మొదటి సంవత్సరం విద్యార్థులు కమ్యూనిటీ ఎంగేజ్మెంట్ కోర్సులో భాగంగా హైదరాబాద్లో గల జనవాడ గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్శన లో భాగంగా విద్యార్థులు గ్రామపంచాయతీ, ఆయుర్వేద కేంద్రాన్ని, వ్యవసాయ భూములను సందర్శించారు. ఆదే విధంగా విద్యార్థులు వివిధ పంటలను పరిశీలించారు, రైతులతో సంభాషించారు. గ్రామ ఆవరణలో ఉన్న నర్సీని కూడా సందర్శించారు. గ్రామ కార్యదర్శి, హెడ్ మాస్టర్ మరియు పాఠశాల విద్యార్థులతో సంభాషించారు. విద్యార్థుల వెంట కోర్సు కోఆర్డినేటర్లు సి.శ్రీశైలం, డి.హర్ష, ఎం.సురేష్, డాక్టర్ ఆర్.విజయ్ ఉన్నారు. యాజమాన్యం, ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపల్స్, డైరెక్టర్లు, విభాగాధిపతి ప్రొఫెసర్ ఎమ్ . బాల సుబ్బారెడ్డి, మరియు మొదటి సంవత్సరం ఇంచార్జి ప్రొఫెసర్ బి శ్రీనివాస్ రెడ్డి కి విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా పోలేరమ్మ తల్లి వార్షికోత్సవ వేడుకలు

### ముఖ్య అతిథులుగా హాజరైన బిఆర్ఎస్ నేత గోవర్ధన్ రెడ్డి

20వేల రూపాయల విరాళాన్ని అందజేసిన మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి



గుమ్మడిదల, (శుభోదయం న్యూస్): గుమ్మడిదల మండలం కానుకుంట గ్రామ పరిధిలో నూతనంగా నిర్మించిన శ్రీ పోలేరమ్మ తల్లి దేవాలయం ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఆలయ నిర్వహకులు గ్రామ ప్రజలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకుల ఆహ్వానం మేరకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలను హెూమలను నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి వార్షికోత్సవ వేడుకలకు తనవంతుగా 20 వేల రూపాయల విరాళాన్ని అందజేశారు. అనంతరం వారిని ఆలయ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నక్క వెంకటేష్ గౌడ్, బాల్రెడ్డి శ్రీకాంత్ రెడ్డి విశాల్ గౌడ్, రాము పంతులు ఆకుల సత్యనారాయణ, వాసుదేవ రెడ్డి చెన్నంశెట్టి సూర్యనారాయణ మహిపాల్ రెడ్డి డాక్టర్ వెంకటేష్ ఆలయ నిర్వహకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సీఈఐఆర్ సాంకేతిక పరిజ్ఞానంతో పోయిన మొబైల్ బాధితుడికి అప్పగింత




రేగొండ, మండలం రిపోర్టర్ మంతెన సురేష్ (శుభోదయం న్యూస్) : రేగొండ మండల కేంద్రంలో సిఈఐఆర్ సాంకేతిక పరిజ్ఞానంతో పోగొట్టుకున్న సెల్ ఫోన్ గుర్తించి బాధితునికి అప్పగించినట్లు రేగొండ ఎస్సై ఎన్.సందీప్ కుమార్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి.గత కొన్ని నెలల క్రితం దసరా రోజున రమేష్ అనే వ్యక్తి తన మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నాడు.ఈ విషయాన్ని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కానిస్టేబుల్ ప్రవీణ్ సీఈఐ ఆర్ పోర్టల్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పోగొట్టుకున్న పోను గుర్తించి బాధితునికి అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.ఎవరైనా తమ సెల్ ఫోన్ పోగొట్టుకున్న వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ తెలిపారు. ఫోను విలువ దాదాపు 18 ఉంటుందని పోలీసులకు ప్రత్యేక ధన్యవాదాలు బాధితుడు తెలియజేశారు.ఉప్పు సాయికుమార్ ఆధ్వర్యంలో అనాధ పిల్లల ఆశ్రమంలో కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తోడేటి శంకర్ గౌడ్ ,పున్నం శశికుమార్, సడవేనీ రాజు, చిక్కుడు శేఖర్, గడాపురం కళ్యాణ్ , బిబ్బెర తిరుపతి, కందుకూరి రాజు, సాగర్, రావుల శ్రీనివాస్,బాణాల వంశీకృష్ణ, , గొట్టే నరేష్, అల్లగుంట రాజేందర్, ఆకుల ప్రశాంత్, రఘువరన్, కందుకూరు సాయి, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి శ్రీ సీతారామ సేవాసమితి చేయూత



గోదావరిఖని టౌన్ రిపోర్టర్-సురేష్,(శుభోదయం న్యూస్) స్థానిక రామగుండం కార్పోరేషన్ 40 వ డివిజన్ కు చెందిన బండారి సంతోష్ గత కొద్ది రోజుల క్రితం స్వర్గస్తులవగా, వారి కుటుంబ సభ్యులు భార్య అశ్విని ఇద్దరూ కూతుర్లు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుసుకున్న శ్రీ సీతారామ సేవా సమితి సభ్యులు బండారి సంతోష్ కుటుంబానికి దశ దినకర్మ కోసం 50 కిలోల బియ్యం, నిత్యావసర వస్తువులు వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ సీతారామ సేవా సమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ మాట్లాడుతూ" బండారి సంతోష్ కు ఇద్దరూ ఆడబిడ్డలు ఉన్నారని, దశ దినకర్మకు 50 కిలోల బియ్యం, నిత్యావసర వస్తువులు అందజేయడం జరిగిందని, సేవా సమితి సభ్యులు కార్తిక్, మంగ, సుజాత, లింగయ్య, అజయ్ లతో పాటు శ్రీ సీతారామ సేవా సమితి సభ్యుల సహకారంతో వారి కుటుంబానికి సహాయం చేయడం జరిగిందని, గోదావరిఖని పట్టణానికి చెందిన నాయకులు, ఇతర స్వచ్ఛంద సేవా సంస్థలు వారి కుటుంబానికి చేయూత అందజేయాలని" కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామ సేవా సమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ, కంది సుజాత, చంద్రమౌళి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## నిత్యం, కడప చెన్నై రహదారిపై వాహనాల రద్దీ తరచూ ట్రాఫిక్ జామ్, పట్టించుకునే వారుఎవరు?



సిద్ధవటం, మండలం విలేకరి జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్): కడప, చెన్నైజాతీయ రహదారి, భాకరాపేట కూడలిలో,నిత్యం వాహనాల రద్దీతో, ట్రాఫిక్,జామ్ అవుతున్నపట్టించుకునే నాధుడే కరువయ్యారంటూ ప్రయాణికులు మండిపడుతున్నారు మండలంలోని భాకరాపేట నేషనల్ హైవే రోడ్డుపై మంగళవారం ఉదయం కడప బద్వేల్ తిరుపతి నుండి వచ్చే వాహనాలు రద్దీ పెరగడంతో పూర్తిగా ట్రాఫిక్ అంతరాయం కలిగింది దారి పొడవునా నేషనల్ హైవే పై వందల వాహనాలునిలిచిపోయాయి తరచూ ఇదే తంతు అవుతున్న ట్రాఫిక్ సమస్య క్లియర్ చేసే నాధుడే కరువయ్యారంటూ ప్రయాణికులు మండిపడ్డారు. ఇదే రహదారిన దూర ప్రాంతాలైన వివిధ పట్టణాలకు, ఆరోగ్య సమస్యతో బాధపడుతున్న పేషెంట్లను 108 వాహనంలో వైద్యశాలకు తరలిస్తూ ఉంటారు ట్రాఫిక్ సమస్యతో, వృద్ధులు చంటి పిల్లలు అవస్థలు పడ్డారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించాలని ప్రయాణికులు వాపోతున్నారు.

## స్కేటింగ్ జాతీయ పోటీల్లో జెస్సిరాజ్ కు సిల్వర్





మంగళగిరి:(శుభోదయం న్యూస్ ):62వ జాతీయ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ లో మంగళగిరి క్రీడాకారిని మాత్రపు జస్విరాజ్ సత్తా చాటింది. తమిళనాడు రాష్ట్రం పోలాచి నగరంలోని కేశవ విద్యా మందిర్ స్కేటింగ్ పార్క్ లో స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఈ నెల 5 నుంచి 10వ తేదీ వరకు ఈ పోటీలను నిర్వహించింది. దేశవ్యాప్తంగా వెయ్యి మందికి పైగా క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నారు. 14 - 17 వయసు




విభాగం సోలో డాన్స్ కు జస్సిరాజ్ ఆంధ్రప్రదేశ్ కు ప్రాతినిధ్య వహించి రెండవ స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ సొంతం చేసుకుంది. జె స్సి రాజ్ మంగళగిరిలోని విక్టరీ స్కేటింగ్ అసోసియేషన్ ర్రింక్ వద్ద గత కొన్నేళ్లుగా శిక్షణ తీసుకుంటుంది. జాతీయ పతకం సాధించిన జెస్సి రాజును ఆర్టిస్టిక్ ఇండియన్ చైర్మన్ ప్రదీప క్ మాల్వాయి, ఆంధ్రప్రదేశ్ ఆర్టిస్టిక్ స్కేటింగ్ అసోసియేషన్ చైర్మన్ ఆకుల ప్రవీణ్ కుమార్, ఆంధ్రప్రదేశ్ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ కార్యదర్శి తామస్ చౌదరి, సీనియర్ కోచ్ సింహాద్రి అభినందించారు. ఈ పతకంతో జెసిరాజ్ 50 పతకాల మైలురాయిని చేరుకుంది.

# భగవద్గీతని గురుంచి తెలుసుకొని గీతను మార్చుకో

(గీత జయంతి సందర్భంగా ప్రత్యేక వ్యాసం)




,(శుభోదయం న్యూస్):భగవద్గీత హిందూ ధర్మంలో ఎంతో ప్రాముఖ్యమైన గ్రంథం, ఇది శ్రీకృష్ణుడు అర్జునుడికి గీతను ఉపదేశించిన సందర్భంలో రాయబడింది. ఇది మహాభారతంలో భీష్మపర్వంలో భాగంగా ఉంది. గీతలో 700 శ్లోకాలు ఉన్నాయి, ఇవి జీవితంలోని అనేక అంశాలను స్పష్టంగా తెలియజేస్తాయి. భగవద్గీత అర్జునుడికి ధర్మ యుద్ధంలో క్షమా, శక్తి, మరియు కర్తవ్యాలపై సందేశాన్ని అందించింది.ఈ గ్రంథం మనిషి జీవితం, కర్తవ్యబోధ, ధర్మం, భక్తి, జ్ఞానం, మరియు యోగంపై లోతైన సందేశాలను అందిస్తుంది.

### భగవద్గీత నుండి నేర్చుకోవలసిన ముఖ్యమైన అంశాలు:

కర్తవ్యపరిణామం : గీతలో శ్రీకృష్ణుడు కర్తవ్యాన్ని చేయడం మాత్రమే మన పని అని, ఫలితాన్ని ఆశించడం మన చేతిలో లేదని నేర్పించాడు. కర్మణ్యేవాధికారస్తే మా ఫలేషు కదాచన... అంటే, మనం కేవలం కర్తవ్యాన్ని చేస్తూ ఉండాలి, ఫలితంపై అధికారం లేదు.

సమత్వం: సమత్వం యోగ ఉచ్యతే అనగా సుఖం-దుఖం, విజయ-పరాజయం వంటి దృష్టికోణాలలో సమత్వాన్ని కలిగి ఉండటం మహోన్నతం.

### జ్ఞానయోగం, భక్తియోగం,

కర్మయోగం : భగవద్గీత మూడు ప్రధాన మార్గాలను వివరిస్తుంది: - జ్ఞానయోగం: జ్ఞానంతో మోక్షం పొందడం. - భక్తియోగం: భగవంతుని పట్ల భక్తి ద్వారా జీవితాన్ని గడపడం. - కర్మయోగం: ఎటువంటి ఆశలూ లేకుండా, నిష్కామ కర్మ చేయడం.ఆత్మజ్ఞానం : గీత మనకు నేర్పే ప్రధాన విషయాల్లో ఒకటి, మనం శరీరం కాదు, ఆత్మమని తెలుసుకోవడం. "న జాయతే మృత్యుర్ వా కదాచిన్..." : అంటే ఆత్మను ఎవరు సృష్టించలేదు, అది ఎప్పటికీ చనిపోదు.

### మన గీతను మార్చుకోవడం అంటే :

భగవద్గీత నుంచి పొందే జ్ఞానం, ధర్మపాఠాలు మన జీవితంలో ఆచరించటం ద్వారా మన వ్యక్తిత్వాన్ని మెరుగుపరుచుకోవచ్చు. గీతలో చెప్పిన సిద్ధాంతాలను మన ఆలోచనల్లోకి, పద్ధతుల్లోకి తీసుకురావడం ద్వారా మన జీవన మార్గాన్ని అద్భుతంగా మార్చుకోవచ్చు.భగవద్గీత అనేది ఒక మార్గదర్శి గ్రంథం, ఇది వ్యక్తి ఆత్మ, ధర్మం, భక్తి, మరియు జ్ఞానం విషయాల్లోను ఎంతో విలువైన పాఠాలను అందిస్తుంది. గీత జయంతి రోజు ఈ సందేశాలను పరిగణలోకి తీసుకుని మన జీవితంలో దానికి అనుగుణంగా చలించడమే ఈ దినవిశిష్టత. నిత్యపుస్తకం అయిన భగవద్గీత, అన్ని వయస్సుల వారు, అన్ని వర్గాల వారు స్వీకరించగల ఒక అమూల్యమైన వాస్తవం.(సంకలన కర్త : డాక్టర్ జి ఎన్ ఆర్ ప్రసాద్, హైదరాబాద్)

## రెవిన్యూ సమస్యల పరిష్కారమే, రైతు క్షేమమే ప్రభుత్వ లక్ష్యం యారవ శ్రీనివాసులు, ఏఎంసీ చైర్మన్, కనిగిరి



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్ ):ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో రెవెన్యూ సమస్యలను సంబంధిత అధికారులకు తెలియపరచి సులువుగా పరిష్కరించుకునే మార్గాలు ప్రభుత్వం కల్పించిందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగపరచుకోవాలని కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ శ్రీనివాసులు అన్నారు. మంగళవారం పామూరు మండలం వెస్ట్




కట్టి కింద పల్లి లో యారవ అధ్యక్షతన రెవెన్యూ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం రెవెన్యూ గ్రామసభ లు నిర్వహిస్తుందని రైతులు ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ శ్రీనివాసులు, దేవాదాయ శాఖ అధికారులు పానకాలరావు, గిరిరాజు నరసింహ బాబు,తాసిల్దార్ బి వి రమణ రావు, ఆర్ ఐ మల్లికార్జునరావు, చల్లారతమ్మ, రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉన్నత విద్యతోనే ఉన్నత స్థాయి కలుగుతుంది కరుణ కుమారి, గోళ్ళ పద్మజ,

కందుల శ్రీనివాసులు, షేక్ నాయబ్ రసూల్




ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్): విద్య మాత్రమే ఉన్నత శిఖరాలకు చేరుస్తుందని, నేడు ఎంతో ఉన్నతమైన స్థానంలో ఉన్న వ్యక్తి కూడా విద్యే పరమావధిగా భావించినందు వల్లే వారందరూ ఉన్నత శిఖరాలకు చేరుకున్నారు అని ఎంఈఓ కరుణకుమారి, ఐసిడిఎస్ సెక్టార్ సూపర్వైజర్ గోళ్ళ పద్మజ, దూబగుంట సర్పంచ్ కందుల శ్రీనివాసులు, స్వయంకృషి సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ అన్నారు.డ్రాప్ అవుట్ అయిన బాలికలు తిరిగి కేజీబీవీలో చేరేందుకు సంసిద్ధంమంగళవారం వెంకటాపురం ఎస్సీ కాలనీ నందు చదువుకుంటూ మధ్యలో నిలిపివేసి పొలం పనులకు వెళుతున్న పలువురు బాలికలకు



వారు విద్య ఆవశ్యకతను తెలిపి తిరిగి కేజీబీవీలో చేరేందుకు వారిని ఒప్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుకునే వయసులో పొలం పనులకు దూరంగా ఉండాలని, ముఖ్యంగా కస్తూర్బా గాంధీ విద్యాలయం లో క్రమశిక్షణ, పూర్తి రక్షణ, నాణ్యమైన విద్య ఉంటుందని అన్నారు. ఎవరైనా ప్రభుత్వ నిబంధనలను అనుసరించి నడుచుకోవాలని సూచించారు. నిబంధనలను వ్యతిరేకించి బాల్యవివాహాలు చేయడం, చదువుకునే వయసులో పనులకు పంపడం లాంటివి చేస్తే చట్ట ప్రకారం శిక్షార్హులవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ షహనాజ్, టి అమల, పి వెంకట్రావు, డి శివ శంకర్, సిహెచ్ రమణయ్య, మహిళా పోలీస్ ఉమాదేవి పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మన తెలంగాణ తల్లి విగ్రహం, కొత్త తెలంగాణ తల్లి పేరుతో కుట్రలు

రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి,(శుభోదయం న్యూస్) తెలంగాణ అస్తిత్వ చిహ్నం. మన తెలంగాణ తల్లి విగ్రహం.కొత్త తెలంగాణ తల్లి పేరుతో కాంగ్రెస్ కుట్రలు చేస్తున్నరని రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. మంగళవారం బి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.ఆర్ గారి పిలుపు మేరకు స్దానిక మున్సిపల్ కార్యాలయం సమీపంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసారు. అనంతర ఆయన మాట్లాడుతూ. నిజాం పాలన నుంచి విముక్తి కోసం కమ్యునిస్టులు సాయుధ పోరాటం నడిపిస్తున్న కాలం లో నైజాం పాలకుల సాంస్కృతిక ఆచారాలు తప్ప, తమ సొంత భాష సంస్కృతి వంటి తెలంగాణ ప్రజల అస్థిత్వానికి ఆనాటి రాజరిక పాలనలో అంతగా చోటులేకుండదన్నారు. నాటి మద్రాస్ ఉమ్మడి రాష్ట్రంలో భాగమైన ఆంధ్రా ప్రాంతం



ప్రత్యేకాంధ్ర కోసం పోరాటాలు నడిపిందని అయితే.అనంతర కాలంలో తెలంగాణను విలీనం చేసుకున్న నాటి ఆంధ్రా నాయకత్వం, ఆంధ్రా మాత' భావనను వదిలివేసిందని తెలంగాణ తల్లి భావనను విస్మరింపచేసిందని, రెండింటినీ పక్కకు పెట్టి, తెలుగు తల్లి అనే భావనను ముందుకు తీసుకువచ్చరన్నారు. కుట్రపూరితంగా తెలంగాణ అస్థిత్వాన్ని మరిపించ చూసరని.మా తెలుగు తల్లికి మల్లె పూదండా' అంటూ ఆంధ్రా నాయకత్వం మనతో కూడా పాటలు పాడించిందని గుర్తు చేసారు. ఒక ప్రాంత ప్రజల అస్థిత్వానికి చిహ్నంగా వుండాల్సిన తల్లి రూపం దివ్యంగా భవ్యంగా భగవత్ స్వరూపంగా వుండాలె... ప్రజలు చూడగానే చేతులెత్తి నమస్కరించుకునే విధంగా వుండాలె. ఇది మన తెలంగాణసంప్రదాయన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మలి దశ తెలంగాణ ఉద్యమంలో అనివార్యంగా అస్థిత్వభావన ముందుకు వచ్చిన నేపథ్యంలో తెలంగాణ తల్లి రూపానికి అంకురార్పణ జరిగిందన్నారు. కొత్త తెలంగాణ తల్లి పేరుతో కాంగ్రెస్ కుట్రలు చేస్తుందని ఈ చారిత్రక నేపథ్యం తెలంగాణ సాంస్కృతిక వారసత్వం గురించిన కనీస సోయిలేని నేటి కాంగ్రెస్ ప్రభుత్వం, ఈ ముఖ్యమంత్రి పిచ్చి పిచ్చిగా వ్యవహరిస్తున్నారన్నారు. తెలంగాణ తల్లిపై రేవంత్ రెడ్డి రాజకీయ కుట్రతో తెలంగాణ తల్లిని అవమానించేలా డ్రామా కార్యక్రమం చేపట్టారన్నారు. తెలంగాణ తల్లి వెనుకబడ్డ ప్రాంతానికి గుర్తుగా కళావిహీనంగా కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తును ప్రచారం చేస్తున్నట్లుగా ఉందని తెలంగాణ తల్లి మిగతా అందరు తల్లుల లాగానే సిరిసంపదల ప్రతీకగా ఉండాలే తప్ప పేదగా ఉండకూడదని. ఇది తెలంగాణ అస్తిత్వాన్ని అవమానించడమే అవుతుందన్నారు.ఈ ప్రపంచంలో ఆలిని మార్చినోడు ఉండొచ్చు కానీ, అమ్మను మార్చినోడు ఎవడూ ఉండరని, అది ఒక్క రేవంత్ రెడ్డికి మాత్రమే సాధ్యమవుతున్నదన్నారు. తెలంగాణ తల్లి రూపాన్ని మార్చడం అనేది, ఇది రేవంత్ ఆలోచననే అనుకోవడానికి లేదు, ఇది కాంగ్రెస్ కుట్ర అన్నారు. ముందు బతుకమ్మ చీరలను తీసేసారు. ఇపుడు బతుకమ్మనే తీసేసారు. రాను రాను రాష్ట్రాన్ని కూడా తీసేసి విలీనం అంటారు కావొచ్చన్నారు. చెయ్యి గుర్తు కనిపించాలి అనే ఉద్దేశ్యంతో బతుకమ్మను నిమజ్జనం చేశారన్నారు. అత్త మీద కోపం దుత్త మీద చూపినట్లు అధికారం చేతిలో ఉందని ఏకంగా తెలంగాణ తల్లి విగ్రహాన్నే మారుస్తారా. మీరు చెరిపేస్తున్నది... కేసీఆర్ గారి గుర్తులు కాదు తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీకలన్నారు. రాష్ట్ర అధికార చిహ్నంలో చార్మినార్ వద్దన్నారు. కాకతీయ కళాతోరణం ఎందుకన్నారు... ఇప్పుడు తెలంగాణ తల్లే వద్దంటున్నారు ఇలాగే తెలంగాణ సమాజం ఊరుకుంటే.. రేపు తెలంగాణ రాష్ట్రమే ఎందుకంటారన్నారు. తెలంగాణ తల్లి చేతులోంచి బతుకమ్మను తీసేసినా కాంగ్రెస్ కు తెలంగాణ గడ్డపై ఇగా బతుకులేదు.తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవంపై కాంగ్రెస్ చేసిన దాడి ఇది, ప్రభుత్వాలు మారితే తలరాతలు మారాలి గాని తల్లి రూపురేఖలు కాదని ఈ కాంగ్రెస్ తల్లికి ఎప్పటికి తెలంగాణ గల్లిలో స్దానం ఉండదని తెలిపారు.తెలంగాణ తల్లి విగ్రహాన్ని అవమానించినందుకు ఈ ముఖ్యమంత్రి కి కాంగ్రెస్ పార్టీని తెలంగాణ ప్రజలు ఎప్పటికి క్షమించరన్నారు. ఈ కార్యక్రమం లో కార్పోరేటర్లు కల్వచర్ల కృష్ణ వేణి, అయుత శివకుమార్, కుమ్మరి శ్రీనివాస్, కవిత సరోజిని, మాల విజయ రెడ్డి, నాయకులు బోడ్డుపల్లి శ్రీనివాస్, చెలకలపల్లి శ్రీనివాస్ మేతుకుదేవరాజ్, నారాయణదాసు మారుతి, బోడ్డు రవీందర్, మేడి సదయ్య, పిల్లి రమేష్, సట్టు శ్రీనివాస్, ముద్దసాని సంధ్యా రెడ్డి, తోకల రమేష్, ఇరుగురాళ్ల శ్రావన్ కిరన్ జీ, బుర్ర వెంకటేష్, ఆవునూరి వెంకటేష్, కర్రావుల రామరాజు, వడ్లకొండ మహేందర్, గుర్రం పద్మ, మహలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణతో పాటు సామాజిక సేవ చేస్తున్న చేస్తున్న బీద లక్ష్మానందాకు ఆత్మీయ జాతీయ సేవా పురస్కారం




కావలి(శుభోదయం న్యూస్ ):: కావలి డివిజన్లో గత12 సంవత్సరాలనుండి సామాజిక సేవకుడిగాజాతీయస్థాయిలో విశేషసేవలుఅందిస్తున్న లైవ్స్ బ్లడ్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు ,ప్రముఖ రక్తదానచైతన్యకర్త, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ - కావలిశాఖ సెర్వ్ కన్వీనర్, బిట్రగుంటగ్రామ సర్వేయర్ గాపనిచేయుచున్న బీద లక్ష్మానందాని, అంతర్జాతీయ మానవహక్కులదినోత్సవ వేడుకల్లోభాగంగాహ్యూమన్ రైట్స్ ఫౌండేషన్, కాకినాడ జాతీయ అధ్యక్షులుడాక్టర్. బొడ్డుపాటి దాసుచేతులమీదుగా కాకినాడ పట్టణంలోని ధీ కన్వెన్షన్ సెంటర్లో మంగళవారం ఆత్మీయసేవ పురస్కారాన్నిఅందజేయడం జరిగింది.ఈసందర్భంగాపురస్కారగ్రహీత లక్ష్మీనందమాట్లాడుతూ జాతీయ స్థాయిలోస్వచ్ఛందసేవచేస్తున్న ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ, కర్ణాటక, పాండిచ్చేరి,ఒడిస్సారాష్ట్రాల్లోని స్వచ్ఛందసేవకులనుసన్మానించడంలోభాగంగా తానుజాతీయ స్థాయిలోచేస్తున్న సేవలను గుర్తించి ఈపురస్కారానికిఎంపికచేసిన హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ కాకినాడవారికిహృదయపూర్వక నమస్కారాలుతెలియజేస్తూ, ఆత్మీయపురస్కారం అందుకోవడానికితోడ్పాటు అందించిన ఆర్గనైజేషన్ వాలంటీర్లకు, సంస్థసపోర్టర్స్ కి ఇండియన్ సొసైటీ కావలిశాఖ వారికి హృదయపూర్వక ధన్యవాదాలుతెలియజేస్తూ, ఈ అవార్డునుసంస్థలోని ప్రతిఒక్క సభ్యులకుఅంకితంఇస్తున్నట్లు తెలిపారు.

## అసెంబ్లీ ఎన్నికలకు ఆప్ రెండో జాబితా.. సిసోడియా స్థానం మార్పు




న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జరగనునన్న అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి అధికార ఆమ్ ఆద్మీ పార్టీ దూకుడు కొనసాగిస్తోంది. ఎన్నికల షెడ్యూల్, తేదీలు ప్రకటించకముందే.. ప్రజాక్షేత్ర సమరానికి సిద్ధమవుతోంది. ఈ మేరకు ఆప్ తమ అభ్యర్థులను ప్రకటిస్తోంది. ఇప్పటికే తొలి జాబితాను విడుదల చేసిన ఆప్.. తాజాగా సోమవారం 20 అభ్యర్థులతో కూడిన రెండో జాబితాను ప్రకటించింది. ఈ జాబితా ప్రకారం ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో జంగ్‌పురా నుంచి పోటీ చేయనున్నారు. ప్రస్తుతం సిసోడియా తూర్పు ఢిల్లీలోని పట్పర్‌గంజ్ నుంచి అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహిస్తుండగా.. ఆయన్ను జంగ్‌పురాకు మార్చారు. పట్పర్‌గంజ్ నుంచి ఇటీవల పార్టీలో చేరిన సివిల్ సర్వీసెస్ ఉపాధ్యాయుడు అవధ్ ఓజాను ఆప్ బరిలోకి దించుతోంది. 2013లో ఢిల్లీ అసెంబ్లీ మాజీ స్పీకర్ మణీందర్ సింగ్ ధీర్ గెలిచినప్పటి నుంచి జంగ్‌పురా సీటు ఆప్‌లో ఉంది. అనంతరం మణీందర్? సింగ్ బీజేపీలోకి వెళ్లడంతో 2015, 2020 ఎన్నికలలో ఆప్ ప్రవీణ్ కుమార్‌ను పోటీకి నిలిపింది. ఆయనే రెండు ఎన్నికల్లోనూ విజయం సాధించారు. అయితే ఈసారి జంగ్‌పురా నుంచి ఆప్ సిసోడియాను ఎంపిక చేసింది. ప్రస్తుత జంగ్‌పురా ఎమ్మెల్యే ప్రవీణ్‌కుమార్‌కు జనక్‌పురి సీటు కల్పించింది. కాగా సిసోడియా 2013లో పట్పర్‌గంజ్ నుంచి తన ప్రత్యర్థి బీజేపీ అభ్యర్థి నకుల్ భరద్వాజ్‌పై విజయం సాధించి తొలిసారి ఢిల్లీ అసెంబ్లీకి ఎన్నికయ్యారు. ఫిబ్రవరి 2015 ఎన్నికలలో బిజెపికి చెందిన వినోద్ కుమార్ బిన్నీపై, గత 2020 ఎన్నికలలో రవీందర్ సింగ్ నేగిపై విజయం సాధించారు. ఇదిలా ఉండగా గత నెలలో విడుదల చేసిన తొలి జాబితాలో 11 మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించగా.. నేటిజాబితాలో 20 అభ్యర్థులను వెల్లడించింది. ఇక 39 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది.

## ప్రతిపక్షాల ప్రశ్నల వర్షం.. ఉభయ సభలు వాయిదా



న్యూఢిల్లీ: గత వారం రాజ్య సభలో కరెన్సీ నోట్ల కలకలంతో వాయిదా పడ్డ ఉభయ సభలు తిరిగి సోమవారం ప్రారంభమయ్యాయి. ఉభయ సభల్లో పలు అంశాలపై చర్చలు కొనసాగుతున్నాయి. అయితే, సభ ప్రారంభమైన కొద్ది సేపటికి లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా సభను మధ్యాహ్నానికి వాయిదా వేశారు. ప్రశ్నోత్తరాల సమయంలో ప్రతిపక్ష ఎంపీలు వేర్వేరు అంశాలను లేవనెత్తడంతో స్పీకర్ అభ్యంతరం వ్యక్తం చేశారు. లోక్‌సభను మధ్యాహ్నం 12గంటల వరకు వాయిదా వేశారు. మరోవైపు రాజ్య సభలో సైతం ప్రతిపక్ష నేతలు ఆందోళన కొనసాగుతుంది. రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధనఖడ్, కాంగ్రెస్ ఎంపీ జైరాం రమేష్ మధ్య వాగ్వాదం జరిగింది. సభాసంప్రదాయాలను పక్కన పెట్టి జగదీప్ ధనఖడ్ ఏకపక్షంగా వ్యహరిస్తున్నారని మండిపడ్డారు. జైరాం రమేష్ వ్యాఖ్యలపై జగదీప్ ధనఖడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సభను మద్యాహ్నం 1 గంట వరకు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఉభసభ సమావేశాల్లో ఇవాళ మూడు బిల్లులకు సభ ఆమోదం తెలిపే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. వాటిల్లో 2024 రైల్వే బిల్లు (సవరణ) , 2024 విపత్తు నిర్వహణ బిల్లు (సవరణ), 2024 బ్యాంకింగ్ చట్టాల బిల్లు (సవరణ)లు ఉన్నాయి. సభ చివరి రోజు చర్చలో తెలంగాణ నుంచి ఎన్నికైన కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ మను సింఘ్వీ కి కేటాయించిన సీటు వద్ద రూ.50వేల విలువైన రూ.500 కరెన్సీ నోట్లు లభ్యమవ్వడం కలకలం రేపింది. సభలో భద్రతా అధికారుల తనిఖీల్లో ఎంపీ అభిషేక్ మను సింఘ్వీ సీటు వద్ద కరెన్సీ నోట్లు లభ్యమయ్యాయి అంటూ భారత ఉపరాష్ట్ర పతి, రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్ ప్రకటించారు. విచారణకు ఆదేశించింది. ఈ ప్రకటనపై ఉభసభల్లో ప్రతిపక్షాలు అభ్యంతరం వ్యక్తం చేశాయి. కరెన్సీ నోట్లు ఎవరివో తేల్చకుండా సింఘ్వీకి కేటాయించిన సీటు వద్ద కరెన్సీ నోట్లు లభ్యమయ్యాయని ఎలా చెప్తారంటూ ప్రశ్నించాయి. దీనిపై ఉభయ సభల్లో అధికార, ప్రతిపక్షాల మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో ఉభయ సభలు వాయిదా పడ్డాయి. కాగా, పార్లమెంటు శీతాకాల సమావేశాలు నవంబర్ 25 నుంచి మొదలై డిసెంబరు 20 వరకూ కొనసాగనున్నాయి.

## సిరియా సంక్షోభం.. భారత విదేశాంగశాఖ కీలక ప్రకటన



న్యూఢిల్లీ:సిరియా సంక్షోభంపై భారత విదేశాంగ శాఖ స్పందించింది. ఈ మేరకు సోమవారం(డిసెంబర్ 9) ఒక ప్రకటన విడుదల చేసింది. శాంతియుత, అందరినీ కలుపుకుపోయే రాజకీయ ప్రక్రియ సిరియాలో స్థిరత్వం తీసుకువస్తుందని అభిప్రాయపడింది. సిరియాలో పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తున్నామని తెలిపింది.సిరియాలోని అన్ని పక్షాలు ఐక్యమత్యం,సార్వభౌమత్వం కోసం పనిచేయాలని సూచించింది. దేశంలోని అన్ని వర్గాల ఆకాంక్షలను పరిగణలోకి తీసుకోవాలని కోరింది.సిరియా రాజధాని డెమాస్కస్‌లోని భారత ఎంబసీ కొనసాగుతుందని, భారతీయులు ఎలాంటి పరిస్థితుల్లోనైనా ఎంబసీని సంప్రదించాలని కోరింది. కాగా, సిరియాలో నియంత పాలనను కూలదోసి రెబల్స్ అధికారాన్ని హస్తగతం చేసుకున్న విషయం తెలిసిందే.


### తెలంగాణ చరిత్రను మరుగున పెట్టే ప్రయత్నం..

## మంత్రి పొన్నం సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్, :** తెలంగాణ వాస్తవ చరిత్రను మరుగున పెట్టే ప్రయత్నం చేశారని బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి. తెలంగాణ తల్లి విగ్రహం పై చర్చ జరిగింది. దీనిపై మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. సోనియాగాంధీ లేకుంటే తెలంగాణ రాకపోయేదని.. డిసెంబర్ 09న తెలంగాణ ఏర్పాటు ప్రకటించిన సందర్భంగా వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ చిహ్నం పై చర్చ జరుగుతుందని.. తెలంగాణకు అధికారిక గేయం లేదని గుర్తించి తెలంగాణ సెంటిమెంట్ కి అనుగుణంగా మా ప్రభుత్వం రాగానే తెలంగాణ రాష్ట్ర గీతాన్ని అధికారికంగా ఏర్పాటు చేశామని తెలిపారు. తెలంగాణ తల్లి విగ్రహం ఎక్కడ అధికారంలో లేదని.. ఇప్పటివరకు ఉన్నది ఒక పార్టీకి మాత్రమే సంబంధించినది తప్ప రాష్ట్ర అధికారిక విగ్రహం కాదన్నారు. తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయంలో ఇవాళ ఆవిష్కరించుకుంటున్నామని తెలిపారు. తెలంగాణకు స్ఫూర్తి దాయకంగా ఉండాలని తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ చేసుకుంటున్నామని చెప్పారు. విగ్రహ నమూనా పై రాజకీయం చేసే బీఆర్ఎస్ నాయకులు పదేళ్లలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని అధికారికంగా ఎందుకు ఏర్పాటు చేయలేదని మండిపడ్డారు.

# మతతత్వ విభజన రాజకీయాలొద్దు



బంగ్లాదేశ్‌లో హిందువులపైనా, బౌద్ధులు తదితర ఇతర మైనారిటీలపైన నిరంతరాయంగా సాగుతున్న దాడులు ఎంతో ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రజా వెల్లువ కారణంగా ఆగష్టు నెల మొదటి వారంలో షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోయిన తర్వాత ఆమె నిరంకుశ పాలన ముగిసింది గనక బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామిక వ్యవస్థ ఉదయిస్తుందని ఆశించారు. కాని మొదటి రోజులలో కల్లోలం హిందూ దేవాలయాలపై దాడులు దేశవ్యాపితంగా మైనారిటీలపై దాడుల వార్తలు వచ్చాయి. తాత్కాలిక ప్రభుత్వ ప్రధాన సలహాదారుడుగా వున్న మహ్మద్ యూనస్ ఆ సమయంలో మైనార్టీలకు రక్షణ కల్పిస్తామని హామీ ఇచ్చారు. కానీ అప్పటి నుంచి ఆ సంఘటనలు సాగుతూనే వున్నాయి. ఇప్పటికి చూస్తే మొత్తం 2000 హింసా ఘటనలు ఆధారాలతో సహా నమోదైనాయి. మైనార్టీ వర్గాలకు చెందిన తొమ్మిది మంది వరకూ చంపబడ్డారు చిన్మయ కృష్ణదాస్ అనే హిందూ సన్యాసి అరెస్టు దేశద్రోహ నేరం బనాయింపు జరిగాక ఈ దఫా పరిస్థితి మరింత క్లిష్టతరమైంది. ఇదివరలో హరేకృష్ణ ఉద్యమం ఇస్కాన్‌తో ముడిపడివున్న ఈయన దాని నుంచి తొలగించబడి సమ్మిళిత సనాతని జాగరణ్ జోతే అనే సంస్థతో పనిచేస్తున్నారు. ఆయన తీవ్రమైన భావాలు వెలిబుచ్చిన మాట నిజమే అయినా బంగ్లాదేశ్ జాతీయ పతాకాన్ని కించపర్చిన కారణంగా అరెస్టు చేసి దేశ ద్రోహం ఆరోపణలు బనాయించడం అధికార దుర్వినియోగంతో చేసిన పని మాత్రమే. దాస్‌ను కోర్టులో హాజరుపర్చినప్పుడు బెయిలు లభించకపోవడంతో పోలీసులకు, ఆయన అనుయాయులకు మధ్య ఘర్షణ జరిగింది. ఒక అసిస్టెంటు పబ్లిక్ ప్రాసిక్యూటర్ దాడికి గురై మరణించారు. ప్రస్తుతం మత పరిస్థితి ఎంత ప్రమాదకరంగా వుందో దీన్ని బట్టే తెలుస్తుంది.

### బంగ్లాదేశ్ ప్రభుత్వ తప్పిదం

తాత్కాలిక ప్రభుత్వం దాని ప్రతినిధులు ఈ దాడుల ఘటనలను తేలిగ్గా తీసేయజూస్తున్నారు. ఇవన్నీ అతిశయోక్తిగా చెబుతున్నవని కొట్టి పారేస్తున్నారు. అవామీ లీగ్ కార్యకర్తలపైన, వారి మద్దతుదారులపైన ప్రజాగ్రహం ఫలితమే ఇవన్నీ అన్నట్టు చిత్రిస్తున్నారు. బంగ్లాదేశ్‌కు వ్యతిరేకంగా సాగుతున్న ఈ ప్రచారం వెనక భారత ప్రభుత్వ హస్తం వుందన్నట్టు మాట్లాడుతున్నారు. మైనారిటీలపై ఇస్లామిక్ శక్తులు ఈ దాడులకు పాల్పడుతున్నాయనే వాస్తవాన్ని విస్మరించడం ద్వారా యూనస్ నాయకత్వంలోని ప్రభుత్వం తప్పు చేస్తున్నది. షేక్ హసీనా ప్రభుత్వానికి మోడీ సర్కారు మద్దతునివ్వడం వల్ల నెలకొన్న భారత వ్యతిరేక భావనను మైనార్టీలపై దాడికి ఒక కవచంగా ఇస్లామిక్ చాందస శక్తులు ఉపయోగించు కుంటున్నాయి. జమాతే ఇస్లామీపై నిషేధం తొలగించడం, దాని నాయకులు జైళ్ల నుంచి బయటికి రావడంతో హిఫాజాతె ఇస్లాం వంటి మత చాందస సంస్థలు హిందువులను లక్ష్యంగా దాడులు చేయడానికి మత విభజన తీసుకురావడానికి పూర్తి స్వేచ్ఛ లభించింది. షేక్ హసీనా పాలన కాలంలో కూడా ఇలాంటి చాందస శక్తులు మైనార్టీలపై దాడులకు పాల్పడుతూనే వున్నారు. తమ ఒంటెత్తు విధానాలు రుద్దడానికి ఇదే సరైన సమయంగా భావిస్తున్న ఇలాంటి శక్తులను కఠినంగా అణచి వేయడం అవసరం. బంగ్లాదేశ్‌లో తాత్కాలిక ప్రభుత్వం, ప్రజాస్వామిక శక్తులు కూడా ఈ సమయంలో నిలదొక్కుకోవడం అవసరం.

### హిందూత్వ సంస్థల కవ్వింపు

ఈ పరిస్థితిలో భారత దేశంలో బిజెపి ఆర్‌ఎస్‌ఎస్ ఇంకా అనేక ఇతర హిందూత్వ సంస్థల ధోరణి ఈ సమస్య పరిష్కార కృషికి సహాయపడేదిగా లేదు. హిందువుల దుస్థితి అంటూ ఈ సంస్థలు సరిహద్దు పొడుగునా విశృంఖలంగా రెచ్చగొట్టే ప్రచారం సాగిస్తున్నాయి. నూతనంగా ఏర్పడిన తమ రాజకీయ వ్యవస్థను దెబ్బతీసే ప్రయత్నంగా అక్కడ బంగ్లాదేశ్‌లో అధికారులు, ప్రజాస్వామిక శక్తులు పరిగణిస్తున్నాయి. కోల్‌కతా, అగర్తలా, గౌహతిలలో బంగ్లాదేశ్ దౌత్య కార్యాలయాల ముందు కవ్వింపు భాషతో హిందూ తీవ్రవాద బృందాలు ప్రదర్శనలు జరపడం పరిస్థితి మరింత దిగజారడానికి కారణమైంది. అగర్తలాలో బంగ్లాదేశ్ సహాయ హైకమిషనర్ కార్యాలయ ఆవరణలోకి చచ్చుకు వెళ్లి ఆస్తుల విధ్వంసానికి పాల్పడటం ఆ దేశంలో భారత వ్యతిరేకతను మరింత ముదిరిపోయేలా చేయడానికే కారణమవుతుంది. బంగ్లాదేశ్‌కు వ్యతిరేకంగా తీవ్ర భాషలో దండకం చదవడం అక్కడ మైనార్టీల భద్రతకు ముప్పుగా తయారవుతుంది.

### ద్వంద్వనీతి

భారత దేశంలో మైనారిటీలపై వేధింపులు, విద్వేష ప్రచారం సాగించే పాలకులు అదే మైనారిటీల రక్షణ గురించి నీతి బోధ చేస్తుంటే బంగ్లాదేశ్ ప్రజలు విస్తుపోతున్నారు. అగ్రశ్రేణి భారతీయ నేతలు, బంగ్లాదేశ్‌కు వ్యతిరేకంగా తీవ్ర భాషలో పల్లవి ఆలపిస్తున్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా జార?ండ్‌లో ఎన్నికల ప్రచారంలో బంగ్లాదేశీయుల భారీ చొరబాటును గురించి అసత్యపూరితంగా తీవ్ర హెచ్చరికలు చేశారు. గతంలో ఆ చొరబాటుదారులనే 'దేశ దిమ్మరులు' అని ఆయన మాట్లాడారు. మతతత్వ విభజన రాజకీయాలు ఇరు దేశాల ప్రయోజనాలకు నష్టదాయకంగా పరిణమిస్తాయని ఉభయ దేశాలలోని లౌకిక, ప్రజాస్వామిక శక్తులు నొక్కి చెప్పడం అవసరం. బంగ్లాదేశ్‌లో మైనారిటీల భద్రతను కాపాడటం కోసం, పౌరులుగా వారి హక్కులను పూర్తిగా రక్షించడం కోసం గట్టిగా నిలవాల్సిన బాధ్యత షేక్ హసీనా నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన లౌకిక, ప్రజాస్వామిక శక్తులపై వుంది.

# మానవ మనుగడకు నేల జీవనాధారం



మానవుడు అభివృద్ధి పేరుతో చేపడుతున్న అనేక స్వార్ధపూరిత చర్యల వల్ల పర్యావరణం గతంలో ఎన్నడూ లేనంత సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది. వాతావరణంలోకి నిత్యం పెద్దయెత్తున్న విడుదలవుతున్న కలుషితాల వల్ల రుతువులు గతి తప్పాయి. సహజ వనరులు తమ సహజత్వాన్ని కోల్పోతున్నాయి. కోట్లాది ఎకరాల సాగు భూములు తమ సారాన్ని కోల్పోయి బీడు భూములుగా మారిపోతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా వేలాది ఎకరాల్లో పచ్చిక బయళ్లు ధ్వంసం కావటం వల్ల కూడా మేత లేక ఏటా లక్షలాది పశు వులు మృత్యువాతపడుతున్నాయని, వీటిని రక్షించుకోవాలంటే నేల క్షీణతను అరికట్టి, తిరిగి వాటిని పునరుద్ధరించటం ఒకటే మార్గమని పర్యావరణ వేత్తలు హితవు పలుకుతున్నారు. సృష్టిలోని సమస్త జీవరాశి మనుగడకు కావాల్సిన ఆహారాన్ని, ఆవాసాన్ని అందించేది నేల తల్లే. జీవన ధాతువుగా నిలవాల్సిన ఆ నేలతల్లే మానవుని స్వార్ధపూరిత చర్యల వల్ల వెదజల్లబడుతున్న కాలుష్యం వల్ల తల్లడిల్లుతున్నది. వాతావరణ మార్పులు, మానవ ప్రేరిత చర్యల వల్ల భారత దేశంలో 32% నేల క్షీణతకు గురవుతుండగా, 25% భూమి ఎడారిగా మారిపోతున్నదని భారత కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ అధికారిక గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. దేశంలో 2015 నుండి 2019 వరకూ అంటే నాలుగు సంవత్సరాల కాలంలో సుమారు 30.51 మిలియన్ హెక్టార్ల భూమి క్షీణతకు గురై బీడు బారిపోయిందని యునైటెడ్ నేషన్స్ కన్వెన్షన్ టు కంబాట్ డిసర్టిఫికేషన్ (యుఎన్‌సిసిడి) అనే సంస్థ తన నివేదికలో అంచనా వేసింది. ఈ నివేదిక ప్రకారం 2019 నాటికే దేశ భూభాగంలో సుమారు 9.45 శాతం భూమి క్షీణతకు గురయ్యింది. 2023లో యుఎన్‌సిసిడి విడుదల చేసిన తాజా నివేదికలో భారతదేశ జనాభాలో దాదాపు 18.39 శాతం మంది ప్రజలు భూక్షీణత, ఎడారీకరణ వల్ల అనేక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంది. జీవపరిణామ క్రమంలో అత్యంత విలువైన, సమర్ధవంతమైన, సజీవమైన పాత్రను పోషించిన భూమి నేడు అత్యంత వేగంగా క్షీణతకు గురికావటం ఒక విషాదం. పర్యావరణ వ్యవస్థలలో మార్పులు రావటం వల్ల సంభవిస్తున్న వర్షాభావ పరిస్థితుల కారణంగా జలవనరులు తగ్గిపోగా, పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా నేలలోని పోషకాలు నశించిపోవటం వల్ల పెద్దయెత్తున భూమి క్షీణతకు గురై ఎడారిగా మారిపోతుంది. గడిచిన 10 సంవత్సరాలలో సుమారు 15 లక్షల హెక్టార్ల సాగుభూమి ఎడారిగా మారిపోయింది. పరిస్థితులు ఇలాగే కొనసాగితే రానున్న 10 సంత్సరాల కాలంలో 40 శాతానికి పైగా నేల తన జీవత్వాన్ని కోల్పోయి ఎడారిగా మారిపోతుందని ఒక అంచనా. నేల క్షీణత వల్ల 2050 నాటికి ప్రపంచ జనాభాలో మూడొంతుల మంది తీవ్రమైన కరువును ఎదుర్కొంటారు. దీంతో కోట్లాది మంది ప్రజలు పర్యావరణ శరణార్ధులుగా మారి పొట్టచేత బట్టుకుని ఇతర ప్రాంతాలకు, ఇతర దేశాలకు వలస పోవాల్సి వస్తుంది. వర్షాభావ పరిస్థితులు, జల వనరులు తగ్గిపోవటం, భూతాపం వల్ల నేలలోని మూలకాలు నశించిపోవటం వల్ల వేలాది ఎకరాల సాగు భూమి ఎడారిగా మారిపోతుంది. ఇది రానున్న రోజులలో ఆహార సంక్షోభానికి కారణమవ్వటంతో పాటు, వేలాది జీవుల మరణానికి కారణమవుతుంది. ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది ఎకరాలలో నేల కలుషితమై తన సారాన్ని కోల్పోయి ఎడారులుగా మారిపోతుంది. సకల జీవరాశులకు జీవం పోసే నేల తన జీవాన్ని కోల్పోయి నిస్సారంగా మారితే సృష్టిలోని సకల జీవరాశుల మనుగడ ఒక పెను సంక్షోభంలో పడుతుంది. ఈ సంక్షోభాన్ని అరికడితేనే మానవ మనుగడ కూడా సాధ్యమవుతుంది, లేకుంటే వినాశనమే.

# సైనిక వ్యయంతో తగ్గుతున్న ఆర్థిక వృద్ధి



సైనిక వ్యయం పెరగడం వల్ల ఆర్థిక వృద్ధి మందగిస్తుంది. సైనిక వ్యయం ఆర్థిక వృద్ధిపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. 20 సంవత్సరాల కాలంలో సైనిక వ్యయంలో 1% పెరుగుదల దేశ ఆర్థిక వృద్ధిని 9% తగ్గిస్తుంది. దేశ ఆర్థిక వ్యవస్థను సైనిక వ్యయం ఎలా ప్రభావితం చేస్తుందనే దానిపై చర్చ జరుగుతోంది. భారత దేశం సైనిక వ్యయం 2023లో 83.6 బిలియన్ల డాలర్లకు చేరుకుంది. ఇది నాల్గవ అతిపెద్ద గ్లోబల్ ఖర్చుదారుగా నిలిచింది. పెరుగుతున్న అస్థిర ప్రపంచంలో, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల కారణంగా అంతర్జాతీయ వేదికపై ప్రభావం చూపేందుకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న దేశాలు తమ సైనిక సామర్థ్యాలను పెంచుకుంటున్నాయి. ఉక్రెయిన్ సుదీర్ఘ యుద్ధం, అలాగే మధ్యప్రాచ్యంలో పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ప్రపంచ సైనిక వ్యయాన్ని ప్రోత్సహిస్తున్నాయి. దేశాలు తమ బడ్జెట్‌లను రక్షణ, భద్రతకు ఎక్కువగా కేటాయిస్తున్నాయి. సిప్రి లెక్కల ప్రకారం ప్రపంచ సైనిక వ్యయం వాస్తవపరంగా 6.8 శాతం పెరిగింది. గత సంవత్సరంతో పోలిస్తే 2,443 బిలియన్లకు చేరుకుంది. సైనిక వ్యయం దేశం ఆర్థిక వ్యవస్థకు గణనీయమైన మార్పులను కలిగిస్తుంది. ఆర్థిక దృక్కోణం నుండి, మిలిటరీపై ఖర్చు చేసే ప్రతి డాలర్ ఇతర ప్రజావనరులపై ఖర్చు చేయని డాలర్. కానీ సైనిక వ్యయం ఆర్థిక వ్యవస్థను ఉత్తేజపరుస్తుంది. ఎందుకంటే ఇది వస్తువులు, సేవల కోసం ప్రైవేట్ రంగంలోని వనరులను నిర్దేశిస్తుంది. సైనిక వ్యయం పౌర సాంకేతికత అభివృద్ధిని కూడా ప్రోత్సహిస్తుంది. మూలధనం అంతంత మాత్రంగా ఉన్నందున, సైనిక వ్యయం తప్పనిసరిగా ఇతర రంగాల్లో తక్కువ వ్యయం అవుతుంది. రాబడిని మించిన ఏదైనా ప్రభుత్వ వ్యయం జాతీయ రుణాన్ని పెంచుతూ లోటుకు దారితీస్తుందని పరిగణించినప్పుడు ఈ వాస్తవం అత్యవసరం కావచ్చు. సైనిక వ్యయం దేశం ఆర్థిక వ్యవస్థను అనేక విధాలుగా ప్రభావితం చేస్తుంది. ప్రైవేట్ రంగంలో పెట్టుబడులను ప్రోత్సహించడం, ఇతర ప్రభుత్వ వ్యయం నుండి డ్రా చేయడం, జాతీయ రుణానికి దోహదం చేయడం వంటివి. స్టాక్‌హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ప్రకారం 2023లో అత్యధికంగా ఖర్చు చేసిన ఐదు దేశాలు యునైటెడ్ స్టేట్స్, చైనా, రష్యా, ఇండియా, సౌదీ అరేబియా. మొత్తంగా ఈ దేశాలు ప్రపంచ సైనిక వ్యయంలో 60 శాతంగా ఉన్నాయి. 2023లో అమెరికా సైనిక వ్యయం 2.3 శాతం పెరిగి 916 బిలియన్లకు చేరుకుంది. చైనా తన సైనిక వ్యయాన్ని 6 శాతం పెంచగా, రష్యా తన సైనిక వ్యయాన్ని 24 శాతం, భారత్ 4.2 శాతం , సౌదీ అరేబియా తన 4.3 శాతం పెంచాయి. స్వేచ్ఛా- మార్కెట్ ఆర్థిక శాస్త్ర పితామహుడు ఆడమ్ స్మిత్ సమాజాన్ని రక్షించడం ప్రభుత్వ ప్రాథమిక విధుల్లో ఒకటిగా, సహేతుకమైన పన్నుల కోసం సమర్థనగా గుర్తించాడు. అన్నింటికంటే సైన్యం దేశాన్ని రక్షించగల సామర్థ్యాన్ని కలిగి ఉండేలా ప్రభుత్వం ప్రజల తరపున వ్యవహరిస్తోంది. సైనిక వ్యయం ప్రత్యేకమైనది. ఇది పబ్లిక్ ఫండింగ్‌కు ప్రైవేట్ ప్రత్యామ్నాయాన్ని కనుగొనడం సవాలుగా ఉన్న ప్రాంతం. దేశం మిలిటరీని నిర్వహించడానికి ఆర్థిక బాధ్యత వహించేంత విశ్వసనీయమైనది. మూలధనం అంతంత మాత్రంగా ఉన్నందున, సైనిక వ్యయం తప్పనిసరిగా ఇతర రంగాల్లో తక్కువ వ్యయం అవుతుంది. రాబడిని మించిన ఏదైనా ప్రభుత్వ వ్యయం జాతీయ రుణాన్ని పెంచుతూ లోటుకు దారితీస్తుందని పరిగణించినప్పుడు ఈ వాస్తవం అత్యవసరం కావచ్చు. ఒక దేశం మిలిటరీపై అధికంగా ఖర్చు చేసినప్పుడు, అది దాని బ్యాలెన్స్ షీట్‌పై గణనీయమైన ప్రభావాలను చూపుతుంది. అప్పులు పెరిగే కొద్దీ, వడ్డీ, అప్పుల ఖర్చు తరచుగా పెరుగుతాయి. పెరిగిన రుణం చివరికి ఆర్థిక వృద్ధిని తగ్గిస్తుంది. పన్నులను పెంచవచ్చు. అమెరికా చరిత్రాత్మకంగా దేశీయ, అంతర్జాతీయ రుణదాతల నుండి ఉదారంగా రుణ నిబంధనలను పొందింది. ఇది లోటును తగ్గించడానికి, సైనిక వ్యయాన్ని తగ్గించడానికి రాజకీయ ఒత్తిడిని తగ్గిస్తుంది. తగ్గిన సైనిక వ్యయం, తగ్గిన జాతీయ రుణం కోసం కొంత మంది న్యాయవాదులు తరచుగా అధిక జాతీయ రుణం వల్ల కలిగే ఆర్థిక పరిణామాలతో వాదనను ముడిపెడతారు. ఈ పరిణామాలలో ద్రవ్యోల్బణం, వృద్ధి మందగించడం, మౌలిక సదుపాయాల వంటి ముఖ్యమైన ఖర్చుల కోసం భవిష్యత్తులో నిధుల కొరత ఉన్నాయి. సైనిక వ్యయం విచక్షణతో కూడిన వ్యయంలో ఎక్కువ శాతం ఉంటుంది. మిలిటరీ వ్యయం కేవలం ఖర్చుతో మాత్రమే నిర్వచించబడదు. వాస్తవానికి, రక్షణ వ్యయం ఆర్థిక వ్యవస్థను ఉత్తేజపరుస్తుంది. ఉద్యోగాలను సృష్టించగలదు. పౌర వ్యాపార రంగాల అభివృద్ధికి దారి తీస్తుంది. దళాలకు మద్దతు ఇవ్వడంతో పాటు, సైనిక వ్యయం చురుకైన విధి సిబ్బందికి మద్దతుగా గణనీయమైన మొత్తంలో ఆర్థిక మౌలిక సదుపాయాలను సృష్టిస్తుంది.సైనిక వ్యయం ఫలితంగా ప్రైవేట్ వ్యాపారాలు కూడా పుట్టుకొచ్చాయి. సైనిక వ్యయాన్ని విమర్శించే వారు ప్రతిభ, సాంకేతిక నైపుణ్యాలను పౌర రంగాల నుండి సైనిక పరిశోధన అయినప్పటికీ, సైనిక, పౌరరంగాల మధ్య పరస్పర చర్య తక్కువ కట్ అండ్ డ్రైగా ఉంటుంది. వాస్తవానికి సాంకేతికత, ప్రతిభ తరచుగా సైనిక, పౌర పాత్రల మధ్య ముందుకు వెనుకకు ప్రవహిస్తుంది. ఇతర అనువర్తనాలతో పాటు మైక్రోవేవ్, ఇంటర్నెట్, గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్స్ సృష్టికి సైనిక పరిశోధన చాలా ముఖ్యమైనది. ఆర్థిక వ్యవస్థలో పరిమిత వనరులు ఎలా కేటాయించబడతాయో మరొక వస్తువుకు బదులుగా ఒక వస్తువు లాభం లేదా నష్టాన్ని వివరించడానికి మోడల్ తరచుగా ఉపయోగించబడుతుంది. ఇది చాలా సరళంగా ఉన్నప్పటికీ మోడల్ నిజమైన ప్రశ్నను లేవనెత్తుతుంది. సైనిక వ్యయం తగినంత మొత్తం ఏమిటి, అవసరమైన స్థాయి కంటే ఎక్కువ ఖర్చు చేసిన ప్రతి అదనపు డాలర్ ఏదైనా ఇతర ప్రయోజనం కోసం ప్రజా వ్యయానికి నష్టం. ప్రజాస్వామ్యంలో ఆ సమస్య బహిరంగంగా ఎన్నుకోబడిన అధికారులచే చర్చించబడుతుంది. సంవత్సరానికి మారుతూ ఉంటుంది. సైన్యంపై ఎక్కువ ఖర్చు చేయడం అంటే మౌలిక సదుపాయాలు, ఆరోగ్య సంరక్షణ లేదా సామాజిక సేవలు వంటి రంగాలపై తక్కువ ఖర్చు చేయడం. ఇటీవలి సంవత్సరాల్లో విదేశాల్లో సైనిక ఒప్పందాలు నిలిపివేయడంతో మొత్తం బడ్జెట్‌లో అమెరికాలో సైనిక వ్యయం తగ్గుతోంది.



# స్పోర్ట్స్ న్యూస్

## పురుషులు.. మహిళలు.. కుర్రాళ్లు..
## టీమ్ ఇండియాకు బ్యాడ్ సండే..

సండే హాలీ డే.. అందుకే ఈ వారం ఎప్పుడొస్తుందా అని అందరూ ఎదురుచూస్తుంటారు.. వారం అంతా పనిచేసిన అలసిపోయిన కొందరైతే ఏ పనీ చేయకుండా ఖాళీగా కూర్చుంటారు. మరికొందరు జాలీ టూర్ లు వేస్తుంటారు. చాలామంది తమ ఫ్యామిలీలతో గడిపేస్తుంటారు. అందుకే సండే హాలీ డేనే కాదు.. జాలీ డే కూడా. అలాంటి సండే రోజు క్రికెట్ మ్యాచ్ ఉంటేనా పైగా పురుషులు, మహిళలు.. కుర్రాళ్ల మ్యాచ్ లు మూడూ ఉంటేనా.. ఇక పండుగే కదా కానీ, ఈ సండే అభిమానులకు బ్యాడ్ డే మిగిలిపోయింది.

కుర్రాళ్లు కుమ్మేస్తారనుకుంటే?

ఆసియా అండర్ 19 కప్ లో టీమ్ ఇండియా ఫైనల్లో ఓటమిపాలైంది. అయితే, ప్రత్యర్థి పాకిస్థాన్ అయితే పోనీలే అనుకోవచ్చు. కానీ, బంగ్లాదేశ్. లీగ్ దశలో పాకిస్థాన్ చేతిలో మన జట్టు ఓడిపోయినా, కానీ, తర్వాత దంచికొట్టి ఫైనల్ కు చేరింది. అయితే, బంగ్లా విసిరిన 199 పరుగుల లక్ష్యాన్ని చేరుకోలేక చతికిల పడింది. 13 ఏళ్లకే ఐపీఎల్ లోకి ఎంపికై సంచలనం రేపిన వైభవ్ సూర్యవంశీ (9) విఫలం కావడంతో ఆసియా కప్ ను యువ భారత్ జట్టు అందుకోలేకపోయింది.

అమ్మాయిలు చేతులెత్తేశారు..

పురుషుల జట్టుతో పాటు భారత మహిళలూ ప్రస్తుతం ఆస్ట్రేలియాలో పర్యటిస్తున్నారు. ఆ దేశ జట్టుతో వన్డే సిరీస్ ఆడుతున్నారు. తొలి వన్డేలో పరాజయం పాలైనప్పటికీ.. రెండో వన్డేలో గెలుస్తారని భావించారు. కానీ, ఈసారి మరింత ఘోరంగా ఓడారు. ఆసీస్ అమ్మాయిలు ఏకంగా 371 పరుగుల భారీ స్కోరు సాధించారు. భారత జట్టు 249 పరుగులకే ఆలౌటైంది. 122 పరుగుల తేడాతో ఓడింది.

పురుషులు ప్చ్..

ఆస్ట్రేలియాతో రెండో టెస్టులో టీమ్ ఇండియా పురుషుల జట్టు ప్రదర్శన మరీ నాసిరకం. తొలి ఇన్నింగ్స్ లో 180 పరుగులకే ఆలౌటైన టీమ్ ఇండియా, రెండో ఇన్నింగ్స్ లో 175 పరుగులే చేయగలిగింది. తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డి (42, 42) మినహా మరే బ్యాట్స్ మన్ క్రీజులో నిలవలేకపోయారు. తొలి ఇన్నింగ్స్ లో 337 పరుగులు చేసిన ఆసీస్ కు 19 పరుగుల స్వల్ప లక్ష్యం ఎదురైంది. వికెట్ కోల్పోకుండా దీనిని ఛేదించింది.

## రోహిత్, కోహ్లి కంటే..
## తెలుగోడే మొనగాడు..

పేరు మోసిన సీనియర్లు పనికిరాని చోట తెలుగు కుర్రాడు తన సత్తా చాటుతున్నాడు. వేల పరుగులు చేసిన ఆటగాళ్లు తేలిపోతున్న వేళ 22 ఏళ్ల యువ ఆల్ రౌండర్ పరుగులు సాధిస్తున్నాడు. ఇప్పటివరకు నాలుగు ఇన్నింగ్స్ లు ఆడితే.. మూడు ఇన్నింగ్స్ లో అతడే టాప్ స్కోరర్. / ప్రత్యర్థి జట్టులో కాకలు తీరిన పేస్ బౌలర్లు ఉన్నారన్న భయం లేదు.. సర్రున దూసుకొచ్చే గులాబీ బంతితో ఆడుతున్నానన్న బెరుకు లేదు. తనలో కనిపించేది ఆత్మవిశ్వాసం.. తనకు కనిపించేది జట్టును నిలబెట్టడం.. గులాబీ బంతితో టెస్టులో టీమ్ ఇండియా గూబ గుయ్ మంది.. తొలి ఇన్నింగ్స్ లో బ్యాటెత్తేసిన భారత సీనియర్లు రెండో ఇన్నింగ్స్ లోనూ కాడి జారవిడిచారు. వాస్తవానికి తొలి ఇన్నింగ్స్ బ్యాటింగ్ తీరుతోనే ఈ మ్యాచ్ చేజారుతుందని తెలిసిపోయింది. అయితే, 22 ఏళ్ల తెలుగు ఆల్ రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి మాత్రం పట్టు విడవలేదు. బ్యాట్ తో బాదుతూ.. బంతితోనూ రాణిస్తూ వాస్తవానికి ఆస్ట్రేలియా టూర్ కు నితీశ్ కుమార్ రెడ్డిని ఎంపిక చేయడంపై చాలామందికి సందేహాలు వచ్చాయి. అప్పుడే ఏం చూసి తీసుకెళ్లారని విమర్శించినవారూ ఉన్నారు. కానీ, ఇప్పుడు అతడే లేకుంటే టీమ్ ఇండియా దారుణ పరిస్థితుల్లో ఓడేది అని స్పష్టం అవుతోంది. 41, 38, 42, 42.. మూడుసార్లు టాప్ ఒకటీ రెండుసార్లు ఆస్ట్రేలియా టూర్ చేసినవారికే మరోసారి టూర్ చేసేటప్పుడు పరుగులు సాధించడం కష్టం. కానీ, నితీశ్ కుమార్ కు మాత్రం అదేమీ అడ్డంకి కాలేదు. గత నెలలో జరిగిన తొలి టెస్టులో అతడు తొలిసారిగా బ్యాటింగ్ కు దిగి 41 పరుగులు చేశాడు. 150 పరుగులకు ఆలౌటైన టీమ్ ఇండియాలో ఇతడే టాప్ స్కోరర్. ఇక రెండో ఇన్నింగ్స్ లో 38 పరుగులతో నితీశ్ నాటౌట్ గా నిలిచాడు. ఇన్నింగ్స్ ను డిక్లేర్ చేయడంతో మరిన్ని పరుగులు చేసే అవకాశం లేకపోయింది. %సూశ్రీంశీ =ఘుం% - అమ్మో అంత వేగమా..? సిరాజ్.. గులాబీ బంతి.. 181 కిలోమీటర్లు గులాబీ బంతితోనూ అదరగొట్టి.. పింక్ బాల్ తో ఆస్ట్రేలియాతో శుక్రవారం మొదలైన రెండో టెస్టు మూడో రోజు ఆదివారం నాటికే పూర్తయింది. కనీసం రెండున్నర రోజులు కూడా జరగలేదు. అయితే, ఈ టెస్టు రెండు ఇన్నింగ్స్ లోనూ నితీశ్ కుమార్ రెడ్డే (42) టాప్ స్కోరర్. కోహ్లి, రోహిత్ వంటి వారు కనీసం నిలదొక్కుకునేందుకు తిప్పలు పడుతుండగా.. నితీశ్ మాత్రం అలవోకగా పరుగులు సాధించాడు. తొలి ఇన్నింగ్స్ లో స్టార్క్ బౌలింగ్ లాంగ్ ఆఫ్ మీదుగా కొట్టిన సిక్స్, బోలాండ్ బంతిని రివర్స్ స్వీప్ తో కొట్టిన సిక్స్ ను మరువలేం. అసలు తొలి ఇన్నింగ్స్ లో టీమ్ ఇండియా మూడు సిక్సులూ నితీశ్ వే. ఫాలోఆన్ తప్పించి.. రెండో టెస్టులో టీమ్ ఇండియాకు ఇన్నింగ్స్ ఓటమి తప్పిందంటే దానికి కారణం నితీశ్. అతడు 42 పరుగులు చేయకుంటే ఇన్నింగ్స్ తేడాతో ఇండియా ఓడిపోయేది. ఇక ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ లో కీలకమైన లబుషేన్ వికెట్ ను కూడా నితీశే పడగొట్టాడు. ఇప్పటికైతే ఓకే.. నితీశ్ ఇప్పటివరకు మంచి టచ్ లో కనిపిస్తున్నాడు. బౌలింగ్ లోనూ ఫర్వాలేదనిపిస్తున్నాడు. కానీ, ఇక్కడితో అయిపోలేదు. అతడు మరింత నిలకడగా రాణిస్తేనే ప్రతిభకు న్యాయం చేసినవాడు అవుతాడు.



## సోషల్ మీడియా.. ఓ విద్వేష ప్రదేశం..
## రోహిత్, కోహ్లిని వదలదు



"అబ్బా.. రోహిత్ శర్మ మళ్లీ ఎందుకొస్తున్నాడు..? అతడు లేకుండానే ఆస్ట్రేలియాలో తొలి టెస్టు గెలిచాం కదా..? యువకులు, కొత్త టాలెంటెడ్ కుర్రాళ్లు బాగా ఆడుతున్నారు కదా..? వారికి అవకాశం ఇచ్చేందుకు రోహిత్ తప్పుకొంటే బెటర్" "కోహ్లి ఇంకా ఆడడం ఎందుకు? తొలి టెస్టులో సెంచరీ కొట్టినా తొలి ఇన్నింగ్స్ లో విఫలమైన సంగతి మరువొద్దు. అతడి సెంచీ బాగా ఆలస్యమైంది. పెద్ద మ్యాచ్ లలో అతడి ఆట ఏమీ బాగోలేదు". ..ఇదీ టీమ్ ఇండియా స్టార్లు, 15 ఏళ్లుగా బ్యాటింగ్ మూల స్తంభాలుగా నిలిచిన రోహిత్, కోహ్లిలపై సోషల్ మీడియాలో వస్తున్న పోస్టుల తీరు. అన్నీ విద్వేషంతో కూడినవే. టీమ్ ఇండియాకు వారు చేసిన సేవలను, ఒంటిచేత్తో మ్యాచ్ లను గెలిపించిన రోజులను మర్చిపోయి చేస్తున్న విమర్శలే.

ఔను వయసైంది..

వాస్తవంగా చెప్పాలంటే కోహ్లి 36, రోహిత్ 37 ఏళ్ల వయసులోనూ ఫర్వాలేదనే స్థాయిలో ఆడుతున్నారు. ఇటీవలి న్యూజిలాండ్ తో మూడు టెస్టుల సిరీస్ లోనే వీరు విఫలమయ్యారు. ఆ సిరీస్ ఒక బ్యాడ్ మూమెంట్. దానినే పట్టుకుని రోహిత్, కోహ్లిలపై ద్వేషం పెంచుకున్నారు కొందరు.

రిటైర్మెంట్ వారికి తెలియదా?

దాదాపు 17 ఏళ్లుగా అంతర్జాతీయ క్రికెట్ లో కొనసాగుతున్న రోహిత్, కోహ్లిలను మరీ ఇంతగా హేళన చేయడం సోషల్ మీడియా యాక్టివిస్టులకు తగదు. వారి ఆటతీరు పై విమర్శలు చేయొచ్చు కానీ.. ఎప్పుడు రిటైర్ అవుతారు? అంటూ హేళనగా మాట్లాడడం వారి సేవలను తక్కువ చేయడమే అవుతుంది. వారి అద్భుత కెరీర్ ను అవమానించడమే. కానీ, ద్వేషం తప్ప ఇదేమీ తలకెక్కని కొందరు అభిమానులు సోషల్ మీడియాలో రోహిత్, కోహ్లిలను విమర్శిస్తూ పోస్టు పెడుతున్నారు.

మరి రాణిస్తే..

పెర్త్ లో జరిగిన తొలి టెస్టు రెండో ఇన్నింగ్స్ లో ఆసీస్ పై కోహ్లి సెంచరీ కొట్టాడు. వాస్తవానికి రెండో ఇన్నింగ్స్ లో రెండో రోజు బ్యాటింగ్ కోసం అతడు సుదీర్ఘంగా నిరీక్షించాడు. రాహుల్, యశస్వి ఎంతకూ ఔట్ కాకపోవడంతో ప్యాడ్ లతో మైదానంలోకి వచ్చి వారిని అభినందించి, ప్రాక్టీస్ చేసుకున్నాడు. ఇక రోహిత్ తనకు కుమారుడు పుట్టిన ఆనందాన్ని మధ్యలోనే వదిలేసి మరీ జట్టుతో కలుస్తున్నాడు. ఇలా చేయకున్నా వీరిద్దరి స్థానాలకు వచ్చిన ముప్పేమీ లేదు. కానీ, వారి అంకితభావం మాత్రం వారిని ఊరికే ఉండనివ్వదు కదా..? సోషల్ మీడియా విద్వేషకారులకు మాత్రం ఇవేమీ గుర్తుండవు.

గౌరవంగా సాగనంపాలి..

ఎవరు ఔనన్నా, కాదన్నా.. రోహిత్, కోహ్లి కెరీర్ చివరి దశలో ఉన్నారు. ఇప్పటికే టి20లకు వీడ్కోలు పలికారు. రెండేళ్లలో వారు అన్ని ఫార్మాట్లకూ బైబై చెబుతారు. అలాంటి దిగ్గజాలను గౌరవంగా సాగనంపాలి. ఒకవేళ ఇప్పటికిప్పుడు పంపించేసినా ఆ ఇద్దరి స్థానాలను పూర్తిగా భర్తీచేయగలగడం కుర్రాళ్లకు కష్టమే. ఈ రెండేళ్లలో వారి మార్గదర్శకత్వంలో తర్వాతి తరాన్ని తయారు చేసుకోవాలి. ఎంతైనా అనుభవం అనుభవమే. అందుకనే.. రోహిత్, కోహ్లిలకు గౌరవప్రద వీడ్కోలు పలకడం అభిమానుల బాధ్యత. ..అది సోషల్ మీడియాలో కూడా.

## క్రికెట్ వదులుకోమన్నారు..
## సంబంధాలే వదిలేసుకున్నా.. మిథాలీ



భారత్ లో మహిళల క్రికెట్ కు బ్రాండ్ అంబాసిడర్ ఆమె. ఇప్పుడు అమ్మాయిలంతా బ్యాట్ బాల్ పడుతున్నారంటే.. ఆమెనే స్ఫూర్తి.. పైగా తెలుగు నేల నుంచి అలాంటి క్రికెటర్ వస్తుందని ఎవరూ ఊహించరు. అలాంటిది ఏకంగా రెండు దశాబ్దాలు దేశానికి ఆడింది. లేడీ సచిన్ గా ఎంతో పేరు ప్రఖ్యాతులు సంపాదించింది. ఆమెనే మిథాలీ రాజ్. ఈమె ఫ్యామిలీకి నార్త్ ఇండియా బ్యాక్ గ్రౌండ్ ఉన్నప్పటికీ.. మిథాలీ మాత్రం పక్కా హైదరాబాదీ. / 2 దశాబ్దాల ప్రయాణంలో.. భారత మహిళల క్రికెట్ ను మిథాలీని వేరు చేసి చూడలేం. ఎందుకంటే.. అసలు ఆమెతోనే భారత క్రికెట్ కు పేరొచ్చింది. టి20లు, వన్డేలు, టెస్టులు మూడు ఫార్మాట్లలోనూ టీమ్ ఇండియా స్టార్ బ్యాటర్ అంటే ఓ దశలో మిథాలీనే. రెండు దశాబ్దాల పాటు బ్రాండ్ అంబాసిడర్ ఆఫ్ ఇండియన్ లేడీస్ క్రికెట్ గా నిలిచిన మిథాలీ.. దాదాపు రెండేళ్ల కిందట అంతర్జాతీయ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించింది. వివాహ బంధం ఎప్పుడు? మిథాలీకి ప్రొఫెషనల్ క్రికెట్ కు గుడ్ బై చెప్పిన వెంటనే అందరూ భావించింది ఆమె వివాహం చేసుకుంటారని.. కానీ, రెండేళ్లయినా ఆ కబురు రాలేదు. దీనిపై తాజాగా ఓ పాడ్ కాస్ట్ లో మిథాలీ మాట్లాడింది. ప్రొఫెషనల్ క్రికెట్ లో ఉన్నప్పుడే తనకు ఎన్నో పెళ్లి సంబంధాలు వచ్చాయని, అమ్మ తరఫు బంధువుల ఒత్తిడితో కొన్నిపెళ్లిచూపులకు వెళ్లినట్లు చెప్పింది. అయితే, అబ్బాయిలు.. పరిచయం పూర్తయిన వెంటనే.. ఎంతమంది పిల్లలు కావాలి? అని అడిగేవారని మిథాలీ చెప్పుకొచ్చింది. నా ఆలోచనలన్నీ క్రికెట్ గురించే పెళ్లి చూపుల్లో అబ్బాయిలు పిల్లల గురించి అడిగితే.. తన ఆలోచనలు మాత్రం పూర్తిగా క్రికెట్ చుట్టూనే తిరిగేవని మిథాలీ చెప్పింది. భారత క్రికెట్ జట్టు కెప్టెన్ గా ఉన్న తాను ఇలాంటి ప్రశ్నలు ఊహించలేదని.. ఎవరితోనూ దీని గురించి చర్చించకపోవడంతో ఇబ్బంది పడ్డానని వివరించింది. ఓ సారి పెళ్లిచూపులకు వచ్చిన యువకడు వివాహం తర్వాత పిల్లలను చూసుకోవడానికి పరిమితం కావాలని కోరాడని.. మరికొన్నిసార్లు అత్తగారికి సేవలు చేస్తావా? ఇంకా క్రికెట్ ఆడతావా? ఏది కావాలో తేల్చుకో? అని ఇంకొందరు అడిగారని మిథాలీ తెలిపింది.దీంతో క్రికెట్ కే ప్రాధాన్యం ఇస్తూ అలాంటి సంబంధాలకు తాను నో చెప్పానని మిథాలీ పేర్కొంది. ఓ అమ్మాయిగా ఇలా వ్యవహరించడం సరికాదని స్నేహితులు సూచించినా, తాను వెనక్కు తగ్గలేదని స్పష్టం చేసింది. 'కొంత సర్దుకుపో. వ్యవహరించడం సరికాదని స్నేహితులు సూచించినా, తాను వెలేదంటే నీకు పెళ్లికాదు' అని క్రికెట్ స్నేహితులు చెప్పి చూశారని..తన కెరీర్ కోసం అమ్మానాన్న ఎంతో త్యాగం చేశారని, తానూ ఎన్నో వదులుకున్నాని.. వచ్చే ఎవరో ఒక వ్యక్తి కోసం ఇదంతా పక్కనబెట్టాలా? అనిపించి తన ధోరణి మార్చుకోనని చెప్పేసినట్లు మిథాలీ తెలిపింది.

# అందమైన చీర కట్టులో ఆన్ స్క్రీన్ మహానటి



ఈతరం ప్రేక్షకులు మహానటి సావిత్రిని చూడలేదు.. కానీ ఆమెను కీర్తి సురేష్‌లో చూసి ఆమె జీవిత చరిత్రను 'మహానటి' సినిమాతో తెలుసుకున్నారు. తమిళ్ సినిమా ఇండస్ట్రీ నుంచి తెలుగు సినిమా ఇండస్ట్రీకి నేను శైలజతో వచ్చి మంచి గుర్తింపు దక్కించుకోవడంతో పాటు, మొదటి సినిమాతోనే స్టార్‌గా నిలిచింది. మహానటి సినిమా తర్వాత పాన్ ఇండియా స్థాయి సినిమా హీరోయిన్‌గా ఈ అమ్మడు నిలిచింది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్ కీర్తి సురేష్ సొంతం అంటూ ఆమె ఫ్యాన్స్‌తో పాటు, సోషల్ మీడియాలో నెటిజన్స్ కామెంట్స్ చేస్తూ ఉంటారు. అందమైన రూపం కలిగి ఉన్న కీర్తి సురేష్ ఎలాంటి డ్రెస్‌లు వేసినా భలే అందంగా ఉంటుంది. ఆమె ఫిజిక్‌కి ప్రతి ఒక్క ఔట్ ఫిట్ భలే సెట్ అవుతాయని టాక్ ఉంది. అందుకే కీర్తి సురేష్ మోడ్రన్ డ్రెస్‌తో పాటు, మంచి ఔట్ ఫిట్ ఏది అయినా ఆకట్టుకుంటూ ఉంటుంది. తాజాగా చీర కట్టులో కీర్తి సురేష్ మెరిసింది. ప్రస్తుతం పెళ్లికి రెడీ అవుతున్న కీర్తి సురేష్ చీర కట్టు ఫోటోలను సోషల్ మీడియా ద్వార షేర్ చేసి అందరి దృష్టిని ఆకర్షించింది. విభిన్నమైన డిజైనర్ మోడ్రన్ చీరలో కీర్తి సురేష్ కనిపిస్తోంది. కీర్తి సురేష్ యొక్క అందం ఈ చీర కట్టులో మరింత పెరిగింది అంటూ కామెంట్స్ చేస్తున్న వారు చాలా మంది ఉన్నారు. సైడ్ యాంగిల్, స్ట్రైట్ యాంగిల్.. ఇలా ఏ యాంగిల్ చూసినా కీర్తి సురేష్ అందం అంతకు మించి అన్నట్లుగా అనిపిస్తుంది అంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తూ ఉన్నారు. పెళ్లికి ముందు కీర్తి సురేష్ నుంచి వచ్చిన ఈ ఫోటోలు ఆమె మొహంలో పెళ్లి కల వచ్చినట్లుగా కామెంట్స్ వస్తున్నాయి. కీర్తి సురేష్ తన చీర కట్టు ఫోటోలతో గతంలో చాలా సార్లు వైరల్ అయ్యింది. ఇప్పుడు అంతకు మించి అన్నట్లుగా ఈ చీర కట్టులో అందంగా కనిపిస్తుంది. బాలీవుడ్‌లో బేబీ జాన్ సినిమాలో మొదటి సారి హద్దులు దాటి అందాల ప్రదర్శన చేసిన ఈ అమ్మడు భలే ముద్దుగా ఉంది అంటూ హిందీ ప్రేక్షకులతోనూ అనిపించుకుంది. ముందు ముందు మరింతగా అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేసి సౌత్‌లో మరింతగా ఈ అమ్మడు ఆకట్టుకోవాఆరబోత లని ఫ్యాన్స్ కోరుతున్నారు. పెళ్లికి ముందు కీర్తి సురేష్ అందాల బాంబు పేల్చడం పట్ల కొందరు ప్రశంసలు కురిపిస్తూ ఉంటే కొందరు మాత్రం పెదవి విరుస్తున్నారు. పెళ్లి తర్వాత ఏమాత్రం గ్యాప్ ఇవ్వకుండా బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తానంటూ చెప్పుకొచ్చింది. మరి తెలుగులో ఈ అమ్మడు చేయబోతున్న తదుపరి సినిమా ఏంటో చూడాలి.



# చీరలో సంయుక్త గ్లామర్ ఘాటు

ద

సంయుక్తా తన తాజా గ్లామర్ లుక్ తో సోషల్ మీడియా ప్రపంచాన్ని మరోసారి ఉపేస్తోంది. ఈ ఫోటోల్లో ఆమె ధరించిన పసుపు, పింక్ కలర్ కాంబినేషన్ చీర ఆమె అందాన్ని మరింత హైలెట్ చేస్తూ కనిపిస్తోంది. చెవిపోగులు, మెడలో పూసలహారం, అలాగే కంచు బ్రాస్‌లెట్ లాంటి ఆభరణాలతో ఆమె లుక్ మరింత ఆకర్షణీయంగా మారింది. సంయుక్తా తన ఈ లుక్ కోసం చాలా శ్రద్ధ తీసుకున్నట్లు కనిపిస్తోంది, ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. / సంయుక్త ఎలా కనిపించినా అందంగానే ఉంటుందని మరోసారి నిరూపించింది. ఫ్యాషన్ డ్రెస్సులలోనే కాకుండా చీరలో కూడా తన వయ్యారంతో మైమరిపిస్తోంది. ఇక సంయుక్తా కెరీర్ విషయానికి వస్తే, ఆమె తన ఫిల్మ్ ఇండస్ట్రీ ప్రయాణాన్ని మలయాళ చిత్రాల ద్వారా ప్రారంభించి, తెలుగు, తమిళ భాషల్లో కూడా మంచి గుర్తింపు తెచ్చుకుంది. తెలుగులో ఈమధ్య ఆమె చేసిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకున్నాయి.ఆమె ప్రస్తుతం స్వయంభు అనే సినిమాలో నటిస్తోంది, నిఖిల్ సిద్ధార్థ్ హీరోగా వస్తున్న ఈ చిత్రం పై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ పీరియాడిక్ ఫిల్మ్ ద్వారా సంయుక్తా తన నటనతో అభిమానులను ఆకట్టుకోబోతుందని పోస్టర్స్ చూస్తే అర్థమవుతోంది. ఇక సంయుక్తా తన ఫోటోషూట్ల ద్వారా అభిమానులతో ఎప్పటికప్పుడు టచ్‌లో ఉంటోంది. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఆమె షేర్ చేసిన ఈ ఫోటోలు ఆమెను మరింత దగ్గరగా కలిపేలా చేస్తున్నాయి. ఒకవైపు ఆమె ట్రెండిషనల్ లుక్స్‌తో అభిమానులను ఆకర్షిస్తుంటే, మరోవైపు గ్లామర్ లుక్స్ లో కూడా ఆమె తన ప్రత్యేకతను చూపిస్తుంది. ఇక రాబోయే ప్రాజెక్ట్‌ల విషయానికి వస్తే, సంయుక్తా ప్రముఖ హీరోలతో కలిసి పలు సినిమాలు చేస్తోంది. ప్రస్తుతం ఆమె నటిస్తున్న ముఖ హీరోలతో కలిసి పలు సినిమాలు చేస్తోంది. ప్రస్తుతం ఆమె నటిస్తుమరో కీలక చిత్రం రామ్, మోహన్ లాల్ సరసన ఒక కీలక పాత్రలో కనిపించబోతోంది. ఈ సినిమా మలయాళంలోనే కాకుండా ఇతర భాషల్లో కూడా విడుదల కానుంది. అదేవిధంగా, శర్వానంద్, బెల్లంకొండ శ్రీనివాస్ నెక్స్ట్ సినిమాలలో కూడా ఆమె మెయిన్ హీరోయిన్ గా అవకాశం అందుకుంది.







# నీలిరంగు చీరలో 'ఓజీ' బ్యూటీ

చీరలోనే చందమామ నువ్వే జాణ అనే సాంగ్ 'గోవిందుడు అందరివాడేలే' సినిమాలోది. ఈ పాట ఎంత పెద్ద హిట్ అయ్యిందో అందరికి తెలిసిందే. అమ్మాయిల అందాన్ని వర్ణించడానికి వారి కట్టు బొట్టు అన్నింటిని కవి హృదయం చూస్తుంది. సౌత్ ఇండియా అంటేనే చీరకట్టుకి పుట్టినిల్లు లాంటిది. ఇక్కడ మగువలు ఎక్కువగా చీరలు ధరించడానికి ఇష్టపడతారు. పురుషులు కూడా చీరలో కనిపించే అమ్మాయిలని ఎక్కువగా చూస్తూ ఉంటారు. / చీరకట్టు ఎవరి దృష్టినైనా ఇట్టే లాగేస్తుంది. అందుకే మన హీరోయిన్స్ కూడా చీరలలో ఎక్కువగా తళుకులీనుతూ ఉంటారు. ప్రస్తుతం తెలుగు తమిళ్ భాషలలో స్టార్ హీరోలతో వరుసగా సినిమాలు చేస్తోన్న అందాల భామ 'ప్రియాంకా అరుళ్ మోహన్' కూడా చక్కనైన నీలిరంగు చీరలో చందమామలా కట్టిపడేసే రూపంతో ఇన్ స్టాగ్రామ్ లో మెరిసిపోతుంది. ఈ ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అమ్మడు అందానికి ఈ నీలిరంగు చీర మరింత వన్నె తెచ్చిందని ఇన్ స్టాగ్రామ్ లో ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఆమె రూపానికి ఆభరణంలా ఆ చీరరంగు ఉందని అంటున్నారు. చురుకైన కళ్ళతో చూపులతోనే ప్రియాంక అందరి హృదయాల్ని కొల్లగొడుతుందని ప్రశంసలు కురిపిస్తున్నారు. కన్నడంలో 'ఒందు కథే హెల్ల' అనే సినిమాతో నటిగా తెరంగేట్రం చేసిన ఈ బ్యూటీ రెండో సినిమాని నానితో 'గ్యాంగ్ లీడర్' లో చేసింది. ఈ సినిమా ఆశించిన స్థాయిలో సక్సెస్ కాకపోయిన వెంటనే శర్వానంద్ కి జోడీగా 'శ్రీకారం' మూవీలో ఛాన్స్ అందుకుంది. ఈ చిత్రం పెద్దగా మెప్పించలేదు. అయితే తమిళంలో శివ కార్తికేయన్ కి జోడీగా చేసిన 'డాక్టర్' మూవీ సూపర్ హిట్ అయ్యింది. వెంటనే సూర్యతో 'ఈటీ' మూవీలో జతకట్టింది. వరుసగా తమిళ్ సినిమాలు చేస్తూ వస్తోన్న ప్రియాంకా అరుళ్ మోహన్ ఈ ఏడాది 'సరిపోదా శనివారం' సినిమాతో తెలుగులో కూడా సూపర్ హిట్ అందుకుంది. తమిళంలో 'కెప్టెన్ మిల్లర్', 'బ్రదర్' సినిమాలలో ధనుష్, జయం రవికి జోడీగా నటించింది. ఈ సినిమాలు పెద్దగా ఆకట్టుకోలేదు. అయితే ఈ అమ్మడు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా సుజిత్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న 'ఓజీ' మూవీలో లీడ్ రోల్ చేస్తోంది. పాన్ ఇండియా ప్రాజెక్ట్ గా తెరకెక్కుతోన్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి.



# చైతన్య లాంటి వ్యక్తి భర్తగా దక్కడం అదృష్టం

మంచి మనసు దయ ఇతరుల పట్ల మర్యాదగా హుందాగా ప్రవర్తించే లక్షణాలు చైతన్యలో తనకు నచ్చాయని అన్నారు శోభిత ధూలిపాల. అతడి సింప్లిసిటీ తనకు నచ్చుతుందని వ్యాఖ్యానించారు. తమ వివాహ వేడుక నుండి మొదటి ఫోటోలను షేర్ చేసిన శోభిత పైవిధంగా వ్యాఖ్యానించారు. చైతన్య లాంటి భర్త తనకు దక్కడం అదృష్టమని శోభిత అన్నారు. తనను అతడు ఎంతో బాగా చూసుకుంటాడని, ప్రేమగా ఉంటాడని కూడా శోభిత పేర్కొన్నారు. ఈ మొదటి పెళ్లి ఫోటోలలో శోభిత- నాగ చైతన్య జంట ట్రెడిషనల్ వధూవరుల గెటప్ అందరినీ ఆకట్టుకుంది. వీరిద్దరూ వివాహ ఆచారాలను నిర్వహించే ఫోటోలు ఎంతో ఆకట్టుకున్నాయి. ఒక ఫోటోలో, చైతన్య ఆమె మెడలో దండ వేయడానికి ప్రయత్నించినప్పుడు శోభిత వెనుకకు వంగి కనిపించింది. శోభిత -చైతన్య ఒకరినొకరు చూసుకుని మురిసిపోయారు. వివాహ వేడుకలో శోభిత నేలపై కూర్చున్నప్పుడు అతడిని తదేకంగా చూస్తూ కనిపించింది. ఆ ఇద్దరి మధ్యా ప్రేమానుబంధం ప్రతి ఫోటోలో అనువణువునా కనిపించాయి. బ్యాక్ గ్రౌండ్ మోడల్ గా కూడా పనికిరావన్నారు: తన కెరీర్ ఆరంభంలో అవకాశాల పరంగా ఎన్నో తిరస్కరణలకు గురయ్యానని కూడా శోభిత వెల్లడించారు. నువ్వు అందంగా లేవని, ఆకర్షణ లేదని ముఖంపైనే చెప్పేవారని కూడా శోభిత ధూళిపాల తెలిపారు. ఓ ప్రముఖ కంపెనీ వాణిజ్య ప్రకటన కోసం వెళితే నువ్వు కనీసం బ్యాక్ గ్రౌండ్ మోడల్ గా కూడా పనికి రావని అవమానించినట్టు తెలిపింది. పట్టుదల కృషితో ప్రయత్నించి అదే కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్ అయ్యానని కూడా శోభిత ధూళిపాల అన్నారు. ఇకపైనా నటించాలంటే తనకు పాత్ర నచ్చాలని, నిరంతరం నటించాలనే కోరిక తనకు లేదని కూడా వెల్లడించారు. మరోవైపు నాగచైతన్య కూడా తన పెళ్లి అనంతరం ప్రణాళికలపై ముచ్చటించారు. తనకు ఇద్దరు పిల్లలు చాలని, వారితో తన చిన్ననాటి ఆనంద క్షణాలను తిరిగి ఆస్వాధించాలని కోరకుంటున్నట్టు తెలిపాడు.

